

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం , 22 జూలై 2025


పేజీలు 13


## చీకటి జీవోలతో
# రైతాంగానికి తీరని అన్యాయం



- కాంట్రాక్టర్లకు అండగా తాడిపత్రి పోలీసు బాస్
- వైయస్ఆర్సీపీ తొత్తుగా మారిన వైనం
- ధనార్జనే ప్రధాన లక్ష్యంగా వ్యవహారం
- తాడిపత్రికి రెండవ చైతన్యగా వ్యవహరిస్తున్న ఏఎస్పీ
- బుధవారం రైతులతో కలిసి పోలీస్ కార్యాలయం ఎదుట నిరసన
- ఏఎస్పిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన జెసి ప్రభాకర్ రెడ్డి
- రైతులకు అన్యాయం జరిగితే ఉపేక్షించనని హెచ్చరిక

04



పెద్దపప్పూరు, మేజర్ న్యూస్

నిత్యం రైతుల గురించి ఆలోచిస్తూ రైతుల మేలు చేసే ప్రభుత్వం అని ప్రగల్భాలు పలికిన గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2023 సంవత్సరంలో చీకటి జీవోలతో రైతులకు తీరని అన్యాయం చేసింది. ఇందుకు నిదర్శనం పవర్ గ్రిడ్ సంస్థతో లోపాయ కారి ఒప్పందాలతో రైతులను నిండా ముంచేసిన వైనం ఇటీవల బహిర్గతమైంది. దీనికి మద్దతుగా కలెక్టర్లు కూడా పూర్తిస్థాయిలో వారికి సహకరిస్తూ చీకటి జీవోలను అమలు చేసే దిశగా అడుగులు వేశారు. చీకటి జీవోలు అని తెలిసినా1 పై స్థాయి నుంచి వస్తున్న ఒత్తిడిల కారణంగా వాటికి తలొగ్గే పరిస్థితి నెలకొంది.



జల్సాల కోసం ద్విచక్రవాహనాలు దొంగతనం చేసే
## ఏడుగురి ముఠాసభ్యుల అరెస్ట్

**19 బైకులు వాటి విలువ రూ.19 లక్షలు.**

**వీరిలో ముగ్గురు మేజర్లు ,నలుగురు మైనర్లు.**

**డీఎస్పీ శ్రీనివాసులు వివరాలు వెల్లడి.**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని నెలలుగా ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు గురవుతున్నట్లు ఫిర్యాదులు అందాయనీ, ఈ నేపథ్యంలోనే ఒక బృందంగా ఏర్పడి ద్విచక్ర వాహనాల దొంగలను పట్టుకున్నట్లు డీఎస్పీ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. వీరిలో ప్రధాన నిందితుడు బైనేని యతేంద్ర.. ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి... ఇతనిపై గతంలోనూ ద్విచక్ర వాహనాల దొంగతనాల విషయంలో ఎనిమిది కేసులు ఉన్నట్లు తెలిపారు. వీరంతా ఒక బృందంగా ఏర్పడి జల్సాల కోసం ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసేవారని విచారణలో తెలిసిందన్నారు. ముగ్గురు మేజర్లను రిమాండ్‌కిపంపినట్లు డిఎస్పి వెల్లడించారు.

రాజకీయ ముసుగులో ఉన్న
## నేరస్తుడు జగన్మోహన్ రెడ్డి

- జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి శూన్యం
- ఆధారాలతో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్
- మీడియా సమావేశంలో హోంమంత్రి వైసిపి నేతలపై ఘాటు వ్యాఖ్యలు

08

కూటమి ప్రభుత్వంలో
## దళితులు, గిరిజనులకు రక్షణ కరువు

- వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప
- సామూహిక లైంగిక దాడికి గురైన బాలికకు న్యాయం చేయాలి
- బిడ్డకు జన్మనిచ్చిన బాలికను పరామర్శించేందుకు అనుమతివ్వరా?


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

19 YEAR ANNIVERSARY

వార్షికోత్సవ శుభాకాంక్షలు..

నిజాలను నిర్భయముగా రాస్తూ..
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ..
అలుపెరుగని పోరాటం సాగిస్తూ..
19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి,
సిబ్బందికి, జర్నలిస్టు సోదరులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు..


మీ...

జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ
అనంతపురము డివిజన్


- మద్యం కుంభకోణానికి సూత్రధారిఎంపీ మిథున్‌రెడ్డి
- ఎంపీ అక్రమ అరెస్ట్ కాదు.. విచారణలో భాగమే అరెస్ట్
- ఇప్పటికైనా ప్రజలకు క్షమాపణలు చెప్పాలి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

02

మద్యం కుంభకోణంలో
## అంతిమ లబ్ధిదారు జగన్మోహన్‌రెడ్డినే !



మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారు జగన్మోహన్‌రెడ్డి, ఆయన ఫ్యామిలీయే అని తనకున్న పరిజ్ఞానం మేరకు చెబుతున్నానని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ..

కదిరి, మేజర్ న్యూస్



# కోమలిలో మొహరం వేడుకలు

## పోలీసుల గట్టి బందోబస్తు మధ్య ముగిసిన వేడుకలు

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని కోమలి గ్రామంలో మొహరం వేడుకలు ఆదివారం ముగిశాయి. గ్రామంలో గత 30 సంవత్సరాలు గా మొహరం వేడుకలు నిలిచిపోయాయి. అయితే ఈ సంవత్సరం నుండి మొహరం వేడుకలు పునః ప్రారంభం అయినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు జరుగుతున్న మొహరం వేడుకలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. భక్తిశ్రద్ధలతో స్వామివార్లను దర్శించుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత గ్రామంలో మొహరం వేడుకలు జరుగుతున్నందుతో పండుగ ప్రారంభం నుంచి సీఐ శివగంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వేడుకలు ముగింపు వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రత్యేక రక్షణ కల్పించారు.

# తప్పిపోయిన నాలుగేళ్ల బాలుణ్ణి

## తల్లిదండ్రుల వద్దకు చేర్చిన అనంతపురం 4వ పట్టణ సి.ఐ జగదీష్



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : స్థానిక ఆలుమూరు రోడ్డు సమీపంలో నివాసముంటున్న కమలమ్మ, బొజ్జన్నల కుమారుడు (4 సం.,) ఈరోజు ఉదయం ఆడుకుంటూ ఇంటి నుండి బయటికొచ్చాడు. తిరిగి ఇంటికి ఎలా వెళ్లాలో తెలియక రుద్రంపేట బైపాస్ వద్ద ఏడుస్తూ తిరుగుతున్న చిన్నారిని చూసి డయల్ - 100 కు సమాచారం చేరవేశారు. అనంతపురం 4 పట్టణ సి.ఐ జగదీష్ వెంటనే స్పందించి బ్లూకోల్ట్స్ సిబ్బందిని చిన్నారి ఉన్న ప్రదేశానికి పంపారు. చేతన్ ను చేరదీసి పోలీసు స్టేషన్ కు తీసికెళ్లి సురక్షితంగా ఉంచారు. మరోవైపు ఆ చిన్నారి తల్లిదండ్రుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి ఆరా తీయించారు. ఆలుమూరు రోడ్డు సమీపంలో ఉంటున్న కమలమ్మ, బొజ్జన్నల అడ్రస్ కనుక్కొని పోలీసు స్టేషన్లో ఆ చిన్నారిని అప్పగించారు. కేవలం గంటలోపు తమ చిన్నారిని తమ వద్దకు చేర్చడం తో సంతోషప డుతూ 4వపట్టణ పోలీసులకు ఆ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులు చదువుతోపాటు... కళా నైపుణ్యాన్ని అలవరుచుకోవాలి

## ప్రముఖ సినీ సంగీత దర్శకుడు యస్.ఏ ఖుద్దూస్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కళాశాల విద్యార్థినిలు చదువుతోపాటు నైతిక విలువలు, కళా నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని ప్రముఖ సినీ సంగీత దర్శకులు, తెలుగు టెలివిజన్, డిజిటల్ మీడియా మ్యూజియన్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్. ఏ ఖుద్దూస్ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వి. హెచ్.బి షాషావలి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఎస్ఏ ఖుద్దూస్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సినీ సంగీత దర్శకులు విద్యార్థులకు నైతిక విలువలు, భావితర భవిష్యత్తు పట్ల ఎంతో విలువైన సమాచారాన్ని అందజేశారు. తాను సంగీత దర్శకత్వం వహించిన పాటలను పాడి విద్యార్థులను ఉత్తేజపరిచారు. కళాశాలలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థినులకు జ్ఞాపికలను అందించి, పేద విద్యార్థులకు తన వ్యక్తిగతంగా కొంత నగదును ఇచ్చి వారిని ప్రోత్సహించారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ఉరవకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ సంగీత కళాశాలను ఏర్పాటు చేసి, ఇక్కడి విద్యార్థిని విద్యార్థుల్లో దాగివున్న కళా ప్రతిభను వెలికి తీయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసి, ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలిపారు. భావితర కళాకారులకు ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కాలువపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

## ఐదు మందికి గాయాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాలువ పల్లి గ్రామ సమీపంలో లారీ కారు ఢీకొనడంతో ఐదు మందికి గాయాలను సంఘటన సోమవారం తెల్లవారుజామున జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కళ్యాణదుర్గం పట్టణం ఎస్సీ కాలనికి చెందిన హరిజన సంగప్ప కు సోమవారం తెల్లవారుజామున గుండెనొప్పి రావడంతో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్య పరీక్షల నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లమని చెప్పగా సంగప్ప భార్య మల్లక్క రాజు, జానకి, రాజేష్,లు కారు (ఏపి02 బిసి 8034)వాహనంలో అనంతపురం బయలుదేరి మార్గమధ్యలో బెలుగుప్ప మండలం కాలువపల్లి గ్రామం వద్ద హెచ్పిపెట్రోల్ బంక్ వద్ద రోడు ప్రక్కన (ఏపి02 టీసీ 8685) నెంబర్ గల లారీ దాని డ్రైవర్ ఎలాంటి ఇండికేటర్స్ వేయకుండా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా రోడ్ ప్రక్కన ఆపినందున రాజు నడుపుతున్న కారు కు ఎదురుగా ఏదో వాహనం రావడంతో దాని లైట్ వెల్తూరుకు లారీ కనపడకపోవడంతో వెనకవైపు నుండి కారు ఢీకొనటంతో కారులో ఉన్న 5మందికి తీవ్ర గాయాలు అయినవి తెలిపారు. రాజేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై శివా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మద్యం కుంభకోణంలో అంతిమ లబ్దిదారు జగన్మోహన్‌రెడ్డినే !

▸▸ మొదటి పేజీ తరువాయి

మద్యం కుంభకోణం కేసులో ఎంపీ మిథున్‌రెడ్డి సిట్ ప్రశ్నించి, ఆపై అరెస్ట్ చేసిందన్నారు. ఎంపీ అరెస్ట్ అక్రమమని కాదని, దర్యాప్తు సంస్థలు విచారణలో భాగంగానే అరెస్ట్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో మద్యం అమ్మకాలకు సంబంధించి నగదు ఎక్కడికి వెళ్తోందని అప్పట్లోనే ప్రశ్నించారని, కానీ ఆ సమయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్లు దండుకోవడం జరిగిందన్నారు. మిథున్‌రెడ్డి అరెస్ట్ అయితే ఉలికిపాటు, తత్తర పాటుకు ఎందుకు గురవుతున్నారని, మద్యం కుంభకోణం జరగడానికి సూత్రధారి మిథున్‌రెడ్డినే అన్నారు. మద్యం కుంభకోణంలో తమ డొంక కదులుతోందన్నారు. నేర ప్రవృత్తి, నేరం చేసే మనస్తత్వం ఉన్న వారిని పట్ల ప్రజలు ఆలోచన చేయాలని, ఇటువంటి వ్యక్తులు మళ్లీ అధికారం ఇస్తే నేరాలే చేస్తారన్నారు. దర్యాప్తు సంస్థలు సైతం తగిన ఆధారాలు ఉంటేనే విచారణ చేపడుతాయని, ఈ కేసులో మిథున్‌రెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లారని, కోర్టు ముందస్తు బెయిల్‌ను తిరస్కరించడంతో లుక్‌ఔట్ నోటీసులు జారీ చేస్తారని భయపడి విచారణకు వచ్చారని, ఆయన నిజాయితీ పరుడైతే విచారణను మొదటి రోజునే వెళ్లాల్సివుండన్నారు. చేసిన తప్పిదాలకు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కక్ష పూరితంగా చర్య కాదని, ప్రజల ఆస్తులను హరించివేస్తూ, జీవితాలను బుగ్గిపాలు చేస్తూ, వేల కోట్లును దోచుకొంటూ.. మళ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవడానికి డబ్బును, కులం, మతంను నమ్ముకొని రాజకీయాలు చేస్తే 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారన్నారు. మళ్లీ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, జగన్ అనే భూతాన్ని మద్యం సీసాలో బంధించి ప్రజలే తొక్కేయబోతున్నారని తెలిపారు. మద్యం కుంభకోణంకు పాల్పడిన విషయం ప్రజలు తెలుసుకొంటున్నారని, వారిని డిఫెన్స్‌లో పడేయాలని నేడు వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మిథున్‌రెడ్డి ఈ కేసులో సాక్ష్యాలు లేవు, కేసు నిలబడదు అన్నారని తీర్పు ఇచ్చేది కోర్టులు అని, అది తెలుసుకోవాలని సూచించారు. అసలు మద్యం కుంభకోణం జరగపోతే ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు, సుప్రీం కోర్టులకు ఎందుకు వెళ్లారని, సుప్రీంకోర్టు తిరస్కరించడంతోనే అపై విచారణలో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.ప్రజాధనాన్ని కొల్లగొట్టారని, జగన్మోహన్‌రెడ్డిని అధికారానికి దూరం చేసింది మొదట మద్యం ప్రియులేనని, మద్యం ధరలు పెంచుకొంటూ పోతాను.. అని మద్యం ధరలు పెంచి, రూ. 3500కోట్ల కుంభకోణంకు పాల్పడ్డారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలకువైసీపీ నాయకులు క్షమాపణలు చెప్పాలన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారిస్తాం - ఎమ్మెల్యే



గుత్తి, మేజర్ న్యూస్ : తాగునీటి సమస్య పరిష్కారిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం మండలంలోని తొండపాడు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు. గ్రామ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ముందుగా రంగనాథ స్వామి అలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని వాల్మీకి విగ్రహనికి పూలమా లలు వేసి పూజలు చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తు కరపత్రాలు అందజేశారు. , త్వరలో తాగునీటి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బద్దివలి, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, రాజా, మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్, చిన్నరెడ్డి యాదవ్, మద్దిలేటి, లక్ష్మీ రంగ యాదవ్, తిమ్మప్ప, ఎంగిలి బండ మాబు, రామచంద్రతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు




గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టం 2005 పై గుంతకల్లు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ మీటింగ్ హాల్ నందు రైతు సేవా కేంద్రాల్లో పని చేయుచున్న రైతు సేవ కేంద్ర సహాయకులకు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడీఏ సత్యనారాయణ సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి ఈ చట్టం రూపొందించబడిందన్నారు. అధికారులు ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు పౌరులకు ఉన్న హక్కును చట్టబద్ధం చేయడం కొరకు కేంద్ర సమాచార కమిషనర్, రాష్ట్ర సమాచార కమిషన్ నెలకొల్పడం జరిగిందన్నారు. అర్జిలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లో అందించాలని తెలిపారు. శాఖలో అమలవుతున్న పథకాలపై ఆర్ఎస్కేల సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లీనా వసుంధర, ఏఈఓ డి. శివరాజ్, విఏఏలు అఖిల్, సురేష్, భార్గవి, అనూష, విహెచ్ఏలు సాయి స్పందన, గౌసియా, వెంకటరమణ, ఎంపీఈవోలు నాగరాజు, అనిత, రాజ్యలక్ష్మి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చిక్కనేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు ఆషాడము సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు వీరేశ్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయాన్నే స్వామివారికి గంగపూజ బస్మాభిషేకం పంచామృత అభిషేకం రుద్రాభిషేకం ఆకు పూజలు తదితర పూజ నిర్వహించారు. సాయంత్రం స్వామివారి భజన కార్యక్రమం చేపట్టి ప్రసాదం పంపిణీ చేశారు. శ్రీ చిక్కనేశ్వర స్వామి కనేకల్ నందు నడియాడి తిరిగిన ప్రదేశం కాబట్టి ఆయన నమ్మిన భక్తులకు కొంగుబంగారంగా కోరికల తీర్చే కరుణమూర్తిగా అవతరించాడని ఆయన నమ్ముకున్న భక్తులకు ఎల్లవేళలా అండగా నిలిచి చూడగా ఉంటాడని ఇక్కడ ప్రజల విశ్వాసం.

# నీటి శుద్ధి కేంద్రం తనిఖీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్: గుంతకల్లు మున్సిపాలిటీలోని నీటి శుద్ధి కేంద్రాన్ని సోమవారం కమిషనర్ నయీమ్ అహమ్మద్, టీడీపీ పట్టణ ఇన్చార్జ్ నారాయణ స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు శుద్ధి చేసిన నీటిని అందించాలని, ఫిల్టర్ బెడ్లు, మోటార్ల పనితీరు గురించి ఇంజనీర్లను ప్రశ్నించారు. పట్టణ ప్రజలకు నీటి సరఫరా చేయు సమయాలలో త్రాగునీరు వృధా కానివ్వకుండా అక్కడ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేయాలని మరియు ఈఎల్ఎస్ఆర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుద్ధి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్, డీఈ షబానా భాను, సుదర్శన్ ఏఈ, ప్రతాప్ ఏఈ మరియు కౌన్సిల్ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మాన్యువల్ పద్ధతిలో సరుకులు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టండి




**శింగనమల, మేజర్ న్యూస్ :** గర్భిణీ మహిళలకు,బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారం, నిత్యావసర సరుకులు మాన్యువల్ పద్ధతిలో పంపిణీ చేయాలని పలువురు మహిళలు శింగనమల ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం శింగనమల ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కేంద్రాలలో లబ్ధిదారులకు పౌష్టికాహారం, నిత్యవసర సరుకులు పంపిణీ విధానం పై నిరసన వ్యక్తం చేస్తూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో గతంలో బాలింతలకు,గర్భిణీ మహిళలకు సంతకం చేయించుకొని సరుకులు అందించే వారని తెలియజేశారు. ప్రస్తుతం లబ్ధిదారులకు పేస్ యాప్ ద్వారా వస్తువులను పంపిణి చేస్తుండటం ఇబ్బంది కరంగా ఉందన్నారు.లబ్ధిదారులు అంగన్వాడీ సెంటర్ వచ్చినప్పుడు పేస్ యాప్ కు సర్వర్ లేక సరుకులను గంటల కొద్ది ఆలస్యంగా అందిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో లబ్ధిదారులు రోజులకొద్ది సెంటర్ల చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొందన్నారు.వెంటనే పాత పద్ధతిలోనే సరుకులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ల అధ్యక్షురాలు రమణమ్మ, భారతి, ప్రమీల, రామాంజనమ్మ, రుషింగమ్మ, ఆదిలక్ష్మి, అంగన్వాడి హెల్పర్స్ నారాయణమ్మ, రమణమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన సి చంద్రశేఖర్ (44) చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు గురువారం రాత్రి వర్షం రావడంతో ఇంటి గవాసిపై తీసిన బండను పెడదామని ఎక్కుతుంటే నిచ్చెన గవాసి బండకు తగలడంతో ప్రమాదవశాత్తు బండ పై నుండి జారిపడి చంద్రశేఖర్ తలపై పడడంతో తలకు తీవ్ర గాయమై కళ్యాణదుర్గం ఆసుపత్రి తరలించగా కోలుకోలేక చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడని తెలిపారు. మృతుని భార్య సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారని తెలిపారు.

## రెగ్యులర్ తహశీల్దార్‌ను వెంటనే నియమించండి




**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం నకు రెగ్యులర్ నూతన తహశీల్దార్ ను నియమించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డీఆర్ఓ మలోల కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు , రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్.గోపాలకృష్ణ లు మాట్లాడుతూ పుట్లూరు మండలానికి వెంటనే తహశీల్దార్ ను నియమించాలని డిమాండ్ చేశారు.

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవను కలిసిన

### కూడేరు మండలం టిడిపి నాయకులు



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల టిడిపి నాయకులు సోమవారం విజయవాడలోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కూడేరు మండలంలోని పలు సమస్యలపై మంత్రి గారి కి విన్నవించుకున్నట్లు తెలిపారు. కలిసిన వారిలో టిడిపి నాయకులు జయ ప్రకాష్ గౌడ్, బాట వెంకటేశు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో నక్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు పనిచేస్తూబదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సోమవారం సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు జయరాం అధ్యక్షతన గ్రామ సర్పంచ్ రామిరెడ్డి గ్రామ పెద్దలు గోవిందరెడ్డి, టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి పాఠశాల కమిటీ చైర్మన్ శేఖర్ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. బదిలీపై వెళ్లిన ప్రధాన ఉపాధ్యాయులు యు శ్రీనివాసులు, ఎన్ చెన్న వీరప్ప, వై తిరుమల రెడ్డి మరియు కె రేణుకా దేవి ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ సొమ్ములు.. తక్షణమే రైతు ఖాతాకు జమ చేయాలి

### సిపిఎం మండల కమిటీ డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా రైతుల ఖాతాకు తక్షణమే అన్నదాత సుఖీభవ సొమ్మును జమ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి, మండల కార్యదర్శి ఎన్. మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి డిమాండ్ చేశారు. రైతుల ఖాతాకు అన్నదాత సుఖీభవ సొమ్ములు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం సిపిఎం నాయకులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రూ.20వేల నగదు సాయాన్ని ఇప్పటికే అమలు చేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం సొమ్ములు జమ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాయిదాలు వేయడం సరి అయిన విధానం కాదని గుర్తు చేశారు. ఇప్పటికే రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని, ప్రభుత్వం అందించే సాయం కోసం వారు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న ఎనిమిది వారాల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఉపాధి కూలీలకు అవసరమైన పనిముట్లు పంపిణీ చేయాలన్నారు. ప్రతి కౌలు రైతుకు కౌలు గుర్తింపు కార్డు అందజేయాలని, కార్డులు ఉన్న ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ, రుణాలు, సబ్సిడీ కింద విత్తనాలు ఎరువులు అందజేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత వినితిపత్రాన్ని తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మురళి, రవి, సిద్ధప్ప, జ్ఞానమూర్తి, కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేష్, పెద్ద ముష్టూర్ వెంకటేశులు, మండల నాయకులు సుంకన్న, బ్రహ్మయ్య, నారాయణస్వామి, తిమ్మప్ప, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయ వనరుల బహిరంగ వేలం వాయిదా

### పెన్నోహోబిలం ఈవో సాకే రమేష్ బాబు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెన్నోహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి ఆదా యాన్ని సమకూర్చే వనరులకు నేడు జరగాల్సిన బహిరంగ వేలాన్ని వాయిదా వేస్తున్నట్లు ఆలయ ఈవో సాకే రమేష్ బాబు తెలిపారు. సోమవారం పెన్నహోబిలం ఈవో విలేకరులతో మాట్లాడా రు. ఆలయానికి ఆదాయాన్ని సమకూర్చే తలనీ లాలు, కొబ్బరి చిప్పల సేకరణ, టెంకాయలు విక్రయించుకునే హక్కు కలగలుపు బియ్యం అమ్ముకునేందుకు నేడు ( మంగళవారం) బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉందన్నారు. అయితే అనివార్య కారణాలతో వేలాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తదుపరి నిర్వహించే వేలం వివరాలను త్వరలో ప్రకటిస్తామని ఈవో సాకే రమేష్ బాబు వెల్లడించారు.

## బాలికలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న... లెక్కల మాస్టర్ సతీష్‌ను తొలగించాలి

### ఆలిండియా స్టూడెంట్ యూనియన్ డిమాండ్



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న హోతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న లెక్కల మాస్టర్ సతీష్ బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తించడం దారుణమని, ఆయనను వెంటనే విధుల నుంచి తొలగించాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ ఉరవ కొండ నియోజకవర్గ కన్వీనర్ భీమేష్ డిమాండ్ చేశారు. పాఠశాలలో 8, 9, 10వ తరగతుల విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన లెక్కల మాస్టర్ సతీష్ పై వారి తల్లిదండ్రులు గత శనివారం గొడవకు దిగి ఆయనకు దేహశుద్ధి చేయడం విధితమే. మాస్టర్ అనుచిత ప్రవర్తనపై హెచ్ ఎం బి శ్రీనివాసరెడ్డి విద్యాశాఖకు ఫిర్యాదు చేయడంతో డివైఈఓ మల్లారెడ్డి సోమవారం పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ ప్రతినిధులు డివైఈఓ మల్లారెడ్డిని కలిసి మాట్లాడారు. విద్యార్థినిల పట్ల ఉపాధ్యాయులు అనుచితంగా ప్రవర్తిస్తే ఎలాగని ప్రశ్నించారు. విచారణ నివేదికను ఉన్నత విద్యా శాఖకు పంపి, మాస్టర్ పై చర్యలకు సిఫారసు చేస్తామని మల్లారెడ్డి విద్యార్థి నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా స్టూడెంట్ యూనియన్ నాయకులు వంశీ, మోహన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డను పుట్టనిద్దాం... చదవనిద్దాం... ఎదగనిద్దాం

### రాకెట్లలో బేటి బచావో - బేటి పడావో అవగాహన కార్యక్రమం




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బ్రూణ హత్యలు చట్టరీత్యా నేరమని, ఆడపిల్లల పట్ల వివక్ష చూపకుండా వారిని బాగా చదివించాలని సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎండి షఫీ తెలిపారు. సోమవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అమ్మాయిలను బాగా చదివించాలని ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం బేటి బచావో, బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. కొంతమంది తల్లిదండ్రులు వారి ఆడపిల్లలకు సరైన వివాహ వయస్సు రాకముందే బాల్య వివాహాలు చేస్తున్నారని ఇలాంటివి చట్ట వ్యతిరేకమైన చర్య అని సూచించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించినా, వాటికి సహకరించినా వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్ల వయస్సు నిండాకే పెళ్లి చేయాలని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఆడపిల్లలను పుట్టనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అన్న భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శేఖర్, స్టాఫ్ నర్స్ అనిత, ఫార్మసి ఆఫీసర్ మంగమ్మ వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డకు న్యాయం చేయమంటే.. హౌస్ అరెస్టులా ?

### వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్



**అనంతపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం ఏడుగుర్రాల పల్లిలో సామూహిక అత్యాచారానికి గురై మగ బిడ్డకు జన్మనిచ్చిన దళిత ఆడబిడ్డకు న్యాయం చేయమంటే.. వైసీపీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి అనిల్ గౌడ్‌ను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైసీపీలో ముఖ్య నేతలను అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని, మైనర్ బాలిక అత్యాచారానికి గురై ప్రసవిస్తే బాలికను పరామర్శించేందుకు వైసీపీ నేతలు వెళ్తే పోలీసుల ద్వారా అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. బాధిత బాలికకు న్యాయం చేయాలని హోంమంత్రి అనితను ప్రశ్నిస్తారన్న భయంతో వైసీపీ నాయకులను అర్ధరాత్రి అక్రమంగా గృహ నిర్బంధం చేయడం అప్రజాస్వామికమని అనిల్ గౌడ్ పేర్కొన్నారు.

## జేఎన్టీయూఏ - బ్లెకింగ్ వర్సిటీ ఇంటిగ్రేటెడ్ కోర్సులకు అడ్మిషన్లు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం అనంతపురం - బ్లెకింగ్ వర్శిటి (స్వీడన్) సంయుక్తంగా కలిసి ఇంటి గ్రేటేడ్ కోర్సుల అడ్మిషన్లు సోమవారం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ అడ్మిషన్లు లో 16 మంది విద్యార్థులకు అనగా కంప్యూటర్ సైన్సు - ఇంజినీరింగ్ విభాగానికి 13 మందికి విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలను మరియు ఎలక్ట్రానిక్స్ - కమ్యూనికేషన్ విభాగానికి 03 మంది కి విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలను, మొత్తం 16 మందికి విద్యార్థులకు అడ్మిషన్ పత్రాల ను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్బంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ ఈ ఇంటి గ్రేటేడ్ కోర్సుల లో భాగంగా బీ.టెక్ కోర్సు మూడు సంవత్సరాలు జేఎన్టీయూ అనంతపు రం కళాశాల క్యాంపస్ లోను, ఒక సంవత్సరం విద్యను బిటిహెచ్, స్వీడన్ లో పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. బీ.టెక్ డిగ్రీని జేఎన్టీయూ ఏ అనంతపురం, బిఎస్ పట్టాను బ్లెకింగ్ వర్శిటి (స్వీడన్) ప్రధానం చేస్తుంది. ఆ తరువాత ఎమ్మెస్ (మాస్టర్స్) ప్రోగ్రాంను బిటి హెచ్, స్వీడన్ లో చేయవచ్చునని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగం సంపాదించడానికి ఇక్కడ విద్యార్థులకు గొప్ప అవకాశమని ఉపకులపతి తెలిపారు. కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, డైరెక్టర్ ఆఫ్ఎఫ్ఏ అండ్ ఏఎం ఆచార్య పి. సుజాత, అడ్మిషన్ డైరెక్టర్ ఆచార్య ఎ. సురేష్ బాబు, స్వీడన్ యూనివర్సిటీ అధికారులు వేల్పుల గురుదత్త, పణి శేఖర్, సునీల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి నా శాయశక్తులా కృషి చేస్తాను : వైసీపీ కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు వైయస్సార్ అభిమానులను కలుపుకొని పోయి పార్టీ బలోపేతానికి నా సాయ శక్తుల కృషి చేస్తానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పార్టీలో పెద్ద పీట వేస్తామన్నారు. కష్ట కాలంలో పార్టీకు అండగా నిలబడిన కార్యకర్తల సేవలను పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి మరియు రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఎప్పుడు గుర్తుంచుకుంటారన్నారు. ఈ గ్రీన్ బుక్కులో పార్టీకి కష్టకాలంలో అండగా నిలబడి సేవలందించిన ప్రతి ఒక్కరిని న్యాయం జరిగేలా చూసే బాధ్యత పార్టీది అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాలతో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# చీకటి జీవోలతో రైతాంగానికి తీరని అన్యాయం



▸▸ మొదటి పేజీ తరువాయి

దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను చీకటిలో పెట్టి తమ అనుకూలమైన వారికి లాభం చేకూరే విధంగా చేసిన వైనం ప్రస్తు తం రైతులు ఆలోచించాల్సిన పరిస్థి తి నెలకొంది. బూటకపు జీవులతో రైతులపై బలవంతంగా వాటిని రుద్దేందుకు వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా ఈనెల 23వ తేదీన తాడిపత్రి పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు. ఈ చీకటి జీవులతో 20 వేల కోట్ల లాభం పవర్ గ్రిడ్ సంస్థకు దక్కింది. కానీ రైతులు మాత్రం పూర్తిగా నష్టపోయే పరిస్థితి నెలకొంది.

ప్రధానంగా పవర్ గ్రిడ్ సంస్థ ఏర్పాటు చేస్తున్న నాలుగు కాళ్ల టవర్కు రూలు ప్రకారం రిజిస్టర్ వ్యాల్యూ ఆధారంగా కాకుండా మార్కెట్లో ఉన్న రేటు ఆధారంగా అందించాల్సి ఉంది. ఇది గత ప్రభుత్వం చేసిన రైతులకు మోసం లాంటిదని తీవ్రంగా ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దీనిని ఆమోదించేందుకు కలెక్టర్ల పై పూర్తి ఒత్తిడి చేస్తూ చీకటి జీవోలను ఆమోదం తెలుపుకున్నారు. అదేవిధంగా ఒక టవర్ ఏర్పాటు చేస్తే దానికి సంబంధించిన వైర్లకు మున్సిపల్ ఆక్ట్ ఇతర కేంద్ర ప్రభుత్వ నిబంధనలను అటు ఇటు 20-20 వదిలేయాలి. దీని ద్వారా రెండు ఎకరాలు భూమి ఉన్న రైతుకు కేవలం ఒక ఎకరా మాత్రమే మిగులుతుంది. దీంతో మధ్య వ్యక్తులు పూర్తిస్థాయిలో మిగిలించుకుని వారు లాభపద్దారే తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదంటూ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ చీకటి జీవుల ద్వారా పవర్ గ్రిడ్ వేలకోట్ల లాభపడుతోంది.. వీటిపై ప్రశ్నిస్తే అక్రమంగా కేసులను బనాయించి ఏఎస్పి రోహిత్ కుమార్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారు. అక్రమంగా కేసులను బనాయిం చి సంబంధిత కాంట్రాక్టర్లతో లోపాయకారి ఒప్పందాలను కుదుర్చుకొని ఇలాంటి వ్యవహారానికి ఆయన తెర లేపారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో తాడిపత్రి ప్రాంతంలో విధులు నిర్వహించిన డి.ఎస్.పి చైతన్యను మించి ఇతను ట్రైనింగ్ లోనే తన అక్రమ ఆర్జనకు పావులు కదుపుతున్నారని విమర్శిస్తున్నా రు. కాంట్రాక్టర్ల ద్వారా భారీ మొత్తంలో లెక్క అందడంతో రైతులకు తీరని అన్యాయం జరుగుతున్న కనీసం పట్టించుకోవడం లేదంటూ విమర్శి స్తున్నారు. ఇందుకు నిదర్శనంగా ఎర్రగుంట్ల పల్లిలో టవర్ల ఏర్పాటును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు ఆపితే ఎలాంటి కేసు నమోదు చేయలేదని విమర్శిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేసులు లేవా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రొబేషన్ పిరియడ్లో ఇలా ఉంటే ఇక పోస్టింగ్ లభిస్తే ఎలా దోచుకుంటాడని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రస్తుతం తాడిపత్రి ప్రాంతంలో చైతన్య టూ గా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాడిపత్రి ప్రాంతంలో చైతన్య మేలని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అతను ట్రైనింగ్ లో ఇలాంటి అక్రమాలకు అక్రమ ఆర్జనకు పాల్పడలేదని ఇతను ట్రైనింగ్ లోనే దుకాణం తెరిచి భారీ ఎత్తున ముడుపులు తీసుకున్నాడు అంటూ విమర్శిస్తున్నారు. కాంట్రాక్టర్ల తొత్తుగా వ్యవహరిస్తూ రైతులను బెదిరిస్తున్నాడని విమర్శలు వినిపిస్తున్నాయి. పవర్ గ్రిడ్ ఏర్పాటు చేసిన నాలుగు కాళ్ల టవర్ల వద్ద ఉన్న ఎలక్ట్రిక్ లైనింగ్ కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని అదేవిధంగా వాటి వల్ల నిత్యం ప్రమాదాలు చోటు చేసుకునే పరిస్థితి కూడా ఉందని తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. టవర్లో ఏర్పాటు ద్వారా రైతులు తమ ప్రాణాలను అరా చేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ బ్రతికే పరిస్థితి ఉంటుందని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## 23న రైతులతో కలిసి నిరసన

### ఏఎస్‌పి తీరుపై తీవ్రంగా మండిపడిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో పవర్ గ్రిడ్ సంస్థ ద్వారా ఏర్పాటు చేస్తున్న టవర్ల ఏర్పాటుకు సంబంధించి రైతులకు తీరని అన్యాయం జరుగుతోందని దీనిని నిరసిస్తూ ఈనెల 23వ తేదీన ఏఎస్పీ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున నిరసనను వ్యక్తం చేస్తున్నామని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు అన్యాయం చేస్తున్న ఏఎస్పీపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చైతన్య టూ గా వ్యవహరిస్తున్న ఏఎస్పి తన పద్ధతిని మార్చుకోవాలని హెచ్చరిక చేశారు. పవర్ గ్రిడ్ సంస్థకు సంబంధించి కాంట్రాక్టర్లతో కుదుర్చుకున్న చీకటి ఒప్పందాల నేపథ్యంలో రైతులకు తీరని అన్యాయం జరుగుతున్న ఏ.ఎస్.పి వారికి అండగా నిలవడం అత్యంత దారుణమని మండిపడ్డారు. రైతులకు జరిగే ఎలాంటి అన్యాయాన్ని అయినా తాను గట్టిగా ఎదుర్కొంటానని రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతానని ఆయన స్పష్టం చేశారు. దీనికోసం తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చీకటి జీవోలతో రైతులకు అన్యాయం చేయాలని చూస్తే ఉపేక్షించనని హెచ్చరించారు. రైతులకు మేలు చేసే అధికారులు కావాలా కానీ ఇలాంటివారు ఏమీ అవసరం అంటూ ప్రశ్నించారు. 23న జరిగే నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గుడిబండలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



హాజరైన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, బీసీ సంక్షేమ శాఖ సవితమ్మ, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ.



**గుడిబండ, మేజర్ న్యూస్:** మడకశిర నియోజకవర్గం పర్యటనలో భాగంగా రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకులతో కలిసి మండల కేంద్రంలోని భారీ ర్యాలీ ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుతగా స్థానిక మహిళలు వారికి హారతులు ఇచ్చి మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేవిధంగా మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ వారు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా వారు అధికారులతో మాట్లాడారు, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సుపరిపాలన అందించామని ప్రజలకు వారు వివరించారు. విద్యార్థులకు తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం, మెగా డీఎస్సీ, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఏర్పాటు వంటి పథకాలను అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతోపాటు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, తెదేపా జిల్లా అధ్యక్షులు అంజనప్ప, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ కన్వీనర్లు, కో క్లస్టర్ కన్వీనర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, జనసేన బిజెపి టిడిపి నాయకులు,మహిళలు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఏడిఏగా జిఎం అల్తాఫ్ ఆలీఖాన్ బాధ్యతల స్వీకరణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వ్యవసాయ శాఖ అనంతపురము డివిజన్ ఏడిఏగా జిఎం అల్తాఫ్ ఆలీ ఖాన్ సోమవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.సాధారణ బదిలీల్లో భాగంగా హిందూపురము ఏడిగా పనిచేస్తున్న ఈయన అనంతపురము డివిజన్‌కు వచ్చారు. ఇక్కడ ఏడిఏగా పనిచేస్తున్న రవికుమర్ తాడిపత్రి డివిజన్‌కు వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన ఏడిఏ అల్తాఫ్ ఆలీ ఖాన్‌కు డివిజన్ పరిధిలోని ఏవోలు, కార్యాలయ ఉద్యోగులు, తదితరులు పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడిఏ మాట్లాడుతూ తన డివిజన్ పరిధిలోని రైతులకు ఎల్లాప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. పంటల సాగులో రైతులకు మెళుకువలను వ్యవసాయ సిబ్బంది ద్వారా అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా అందిస్తామని, సబ్సిడి పరికరాలు, ఇన్‌పుట్ సబ్సిడి, అన్నదాత సుఖీభవ పథకాలను అర్హులందరికి అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

### ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో

## కొడిమిలో వర్షపు నీటి సమస్యకు పరిష్కారం

### - టిడిపి మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం కొడిమి గ్రామ పంచాయితీలో ప్రధాన వీధిలో వర్షపు నీరు నిల్వతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా రూ. 20 లక్షలు నిధులతో సమస్యకు పరిష్కారానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవ చూపిందని టిడిపి మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆయన మండల టిడిపి నాయకులతో కలసి కోడిమి గ్రామంలో రాముని దేవాలయం వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంతో, ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో సోమవారం కోడిమి గ్రామాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. కాలువ సమస్యను కూడా అధికారులతో మాట్లాడి వర్షపు నీరు కాలువలో యథావిథిగా ప్రవహించి సమస్య లేకుండా పరిష్కరిస్తామని తెలిపారు. టిడిపి నాయకులు పాముురాయి రఘు ,బ్యాళ్ల రాము ,స్టోర్ డీలర్ భగవంతు, డొక్కా నాగార్జున, బాలన్న, పాల్గొన్నారు.

## పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరి అరెస్టు..



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ అనంతపురంలో బ్లూకోల్ట్స్ సిబ్బంది విధులకు ఆటంకం కల్గించిన ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడంతో పాటు 14 రోజుల రిమాండ్ కు పంపడం జరిగిందని త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ తెలిపారు. నిన్న మధ్యహ్నం 3 గంటల సమయంలో స్థానిక గుత్తి రోడ్డు సమీపంలో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే... బ్లూకోల్ట్స్ విధులలో వున్న కానిస్టేబుల్ గంగరాజు హెూంగార్డ్ రామాంజినేయులు ఆ ప్రదేశానికి వెళ్లారు. బుక్కరాయసముద్రం మండలం ఎల్బీనగర్ కు చెందిన షేక్ షఫీ, మరియు షేక్ టిప్పు సుల్తాన్ లు బహిరంగంగా మద్యం సేవిస్తుండటాన్ని పోలీసులు గమనించారన్నారు. చట్ట వ్యతిరేకమని ఓపెన్ డ్రింకింగ్ చేయరాదని పోలీసులు సూచించారు. పెడచెవిన పెట్టడమే కాకుండా బ్లూకోల్ట్స్ సిబ్బంది విధులకు ఆ ఇద్దరు ఆటంకం కల్గించారన్నారు. ఈక్రమంలో షేక్ షఫీ, షేక్ టిప్పు సుల్తాన్ లపై కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేశామన్నారు. వీరిని... మొబైల్ కోర్టు ముందు హాజరు పరచడంతో 14 రోజుల రిమాండ్ కు ఆదేశించడంతో జిల్లా జైలుకు తరలించామన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలు



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని మేడాపురం క్రాస్ లక్ష్మీ చెన్నకేశవ పురములో వెలసిన శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల మహెూత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా గో రక్షక్ నాయని గారి నర్సింహారెడ్డి (స్వామి), నాయని గారి జయలక్ష్మి, శ్రీ సత్య సాయి జిల్లా సంయోజక్ బజరంగ్దళ్ నాయకుడు మురళి, నాయనగారి లక్ష్మి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ చైర్పర్సన్ ఆదిష్ అగర్వాల్, రిటైర్డ్ జడ్జ్ కొమరయ్య, అడిషనల్ ఐజి ఆఫ్ రీసన్స్ రిటైర్డ్ డైరెక్టర్ రాజ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్కాలజీ విజయ్ కుమార్, రిటైర్డ్ డిఐజి కర్ణాటక విశ్వనాథయ్య, డిఐజి బిఎస్ఎఫ్ లలిత్ మోహన్ శర్మ, రిటైర్డ్ ఎస్పి. తిమ్మయ్య, జగదీష్, మాజీ సిబిఐ ఆఫీసర్ అరుణ్ బాబు, మాజీ ఎంఈఓ చిన్నపరెడ్డి, కర్ణాటక హైకోర్టు న్యాయవాది నారాయణరెడ్డి, ధర్మవరం కోర్టు న్యాయవాదులు, కృష్ణమోహన్, లతమ్మ చారిటబుల్ ట్రస్టు గజేంద్రప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. తొలుత ఉదయం ముత్యాలమ్మ బోనాల సమర్పణ నిర్వహించారు, అనంతరం ప్రత్యేక పల్లకిలో అమ్మవారిని ఆసీనులు చేసి గ్రామోత్సవం, గోమాతల ఊరేగింపు కార్యక్రమం పట్టణ పురవీధులలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణ పురవీధులలో డప్పు, మంగళ వాయిద్యాలతో, గురవయ్య, వివిధ వేషధారణలతో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తాదులను ఆకట్టుకొని విజయవంతంగా ముగిసింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం..

### - జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి ప్రతినిధి. మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లాలో అర్హులైన ప్రతి పేదవానికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం అందేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో హౌసింగ్ ఫర్ అల్, అందుబాటులో ఉన్న ప్లాట్స్ అర్హులైన వారికి అందించడం, ఆక్రమణకు గురైన స్థలాలను రెగ్యులరైజేషన్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్, తాసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి పేదవానికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వపరంగా అందుబాటులో ఉన్న భూములను ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద కేటాయించాలని అన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక క్రింద వచ్చిన అర్జీలను కాల పరిమితి మించకుండానే పరిష్కరించాలన్నారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి సమస్యను తెలుసుకొని పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, సర్వే ల్యాండ్ ఎడి విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

## కాచికుంటలో స్వచ్ఛతపై కన్నెర్ర!

### - నడిరోడ్డులో వర్షపు నీరు నిల్వ - పట్టించుకోని అధికారులు

**అమరాపురం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. సాక్షాత్తు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చీపుర చేతపట్టి స్వచ్ఛతపై సందేశాత్మకంగా కార్యక్రమాలు చేపట్టిన కొన్ని పంచాయితీ గ్రామాలలో మురికి నీరు, చెత్త, వర్షపు నీరు నిల్వ ఉన్నచోట వదిలేసి ఎక్కడో ఇంటిముందు రా చెత్త సేకరణ ఫోటోలు ఫోజులు ఇచ్చుకుంటూ ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతున్న విషయం కళ్ళకు కాలినట్లు తెలుస్తోంది. మండల పరిధిలోని కాచిగుంట గ్రామం నందు హేమావతి రోడ్డులో వర్షపు నీరు నిల్వ రోడ్డుపై నిల్వ ఉండడంతో దుర్వాసన మరియు రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందంటూ గ్రామస్తులు వాపోయారు. వర్షాకాలం కావడంతో వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలు ఎక్కువై స్థానికులు రోగాల బారి పడే అవకాశం ఉందని అధికారులు స్వచ్ఛత పై దృష్టి సారించాలని స్థానికులు తెలిపారు. అధికారులు మురికి నీరు రోడ్డుపై పాచి ఉన్న చోట స్వచ్ఛత కార్యక్రమం చేపట్టకుండా ఎక్కడో ఒకచోట



స్వచ్ఛత పనులు చేస్తున్నామని ఫోటోలతో ఫోజులు ఉన్నతాధికారులకు పంపించుకుంటూ వెళ్ళిపోతున్నారే మో అంటూ అధికారులపై ఆరోపించారు. స్థానికుల వివరాల మేరకు అసలు పంచాయతీ కార్యదర్శులు మేము చూడలేదంటూ హాస్యాస్పదంగా వివరణ ఇచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాచికుంట గ్రామంలో స్వచ్ఛత పై దృష్టి సారించాలని స్థానికులు ధనుంజయ, ముద్దరాజు, రమేష్, గొంచికార హనుమంతరాయప్ప, రామకృష్ణ, దొడ్డన్న, తిప్పేస్వామి, గుండప్ప తదితరులు కోరారు.

## పార్టీ కోసం పనిచేసే వారికి పట్టం

### - మాజీ మంత్రి పల్లె ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీ వారికి అందలమె క్కించి పట్టం కడుతుం దని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు అన్నారు. సోమవారం ఓడిసి సహకార సంఘం సింగల్ విండో అధ్య క్షులుగా, తుమ్మల మహబూబ్ బాషా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి పదవి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెలు గుదేశం పార్టీలో పనిచే సిన ప్రతి ఒక్కరికి పార్టీ అధినేత , ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అందలం ఎక్కిస్తారని తెలిపారు. మండలంలో అందరికీ టిడిపి తరపున తగిన సహకారం అందిస్తామ న్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన, పార్టీ అధినేతకు, ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి అధ్యక్షుడు కృతజ్ఞత అభినందనలు తెలి పారు. అంతకు ముందు సుపరి పరిపాలనలో



తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఎస్సీ కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు గురించి వివ రించారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, కన్వీనర్ జయ చంద్ర, నాయకులు, లాయర్ రాజశేఖర్, పీట్ల సుధాకర, నిజం వల్లి, ఆరిఫ్ ఖాన్, నాగరాజు, శ్రీనివాసు లు, షబ్బీర్, చాంద్ భాషా, అంజనప్ప, తో పాటు మహిళలు కార్యకర్తలు టిడిపి, నాయకులు పాల్గొన్నారు.

## బేడ,బుడగ జంగం కాలనీ వాసులకు అండగా ఉంటాం

### - బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం సొములదొడ్డి గ్రామ పరిధిలోని జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వే నెం. 125,126,160లల్లో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న బేడ, బుడగ జంగం కాలనీ వాసులకు అండగా ఉంటామని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన బేడ,బూడగ జంగం కాలనీ వాసులతో కలసి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణ శర్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలు.. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే బేడ, బూడగలు సొములదొడ్డి గ్రామ పంచాయితీ పరిధిలో రెండు సంవత్సరాలుగా గుడిసెలు నివాసముంటుకున్నారని, అయితే ప్రస్తుతం స్థానిక రాజకీయ నాయకులు బేడ, బూడగలను గుడిసెలు ఖాళీ చేయించి... ఈ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని వివరించారు.



రోజురోజుకు బేడ,బూడగ కులాస్థులపై ఒత్తిడులు, వేధింపులు పెరిగిపోయాయని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. పేద బేడ,బూడగ కులాస్థులకు న్యాయం జరిగేలా బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగజంగం హక్కుల పోరాట సమితి సభ్యులు తాటికొండ నాగరాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ నాయకులు నరేష్, నాగరాజు,లక్ష్మణ్, చంద్రమోహన్ రెడ్డి, రవి కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్ చదివించే బాధ్యత మేమే తీసుకుంటాం

**–హరీష్ బాబు**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పేద కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులకు పిల్లలు భారం కాకుండా వారిని చదివించే బాధ్యతను మంత్రి సత్య కుమార్ యాదవ్ తీసుకోవడం ప్రశంసనీయమని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో (కేజీబీవీ) ప్రవేశం కల్పించాలని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు విన్నవించారు. వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి 28 మంది బాలికలకు ప్రవేశం కల్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాల మేరకు కార్యాలయ సిబ్బంది కేజీబీవీ పాఠశాల అధికారులతో సంప్రదించి సకాలంలో పిల్లలకు ప్రవేశం కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి తరపున ఇన్చార్జ్ హరీష్ బాబు, మంత్రి శుభాకాంక్షలతో కూడిన వ్యక్తిగత లేఖలను తల్లిదండ్రులకు అందించారు. మీ కోరిక మేరకు నా కార్యాలయం సిబ్బంది, సంబంధిత అధికారులతో మాట్లాడి, పాఠశాలలో ప్రవేశం మంజూరు చేయించారు. నాణ్యమైన విద్య, సమగ్రమైన అభివృద్ధి, సురక్షిత వాతావరణం ఈ పాఠశాలలో ఆమెకు లభిస్తాయని నేను విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, పోతుకుంట రాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా వేణుగోపాల్



**రొద్దం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శిగా నీరు గంటి వేణుగోపాల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుకొండ అసెంబ్లీ నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు జివిఎం శేఖర్ కు, రొద్దం మండల బిజెపి ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సత్యసాయి జిల్లాలో భారతీయ జనతా పార్టీని గ్రామ గ్రామానికి తీసుకెళ్లడానికి విశేష కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## గాయపడిన వ్యక్తికి రూ.15 వేలు ఆర్థిక సాయం



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని పెద్దపల్లికి చెందిన వెంకటరమణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సోమవారం మాజీ ఎంపీపీ భర్త హరి నాయక్, భాస్కర్ రెడ్డి ల చేత బాధితుడు ఆసుపత్రి ఖర్చుల కొరకు 15 వేల ఆర్థిక సాయం అందించారు. వెంకట రమణ, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంపీడీవోను నిలదీసిన బీజేపీ నాయకులు



**లేపాక్షి, మేజర్ న్యూస్:** లేపాక్షిలో శనివారం రోజున స్వచ ఆంధ్ర అనే కార్యక్రమం నిర్వ హించగా, కార్య క్రమానికి సంబ ంధించిన బ్యానర్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటో లేక పోవడం తో సోమవారం మండల బిజెపి నాయకులు కార్యాలయం చేరుకొని ఎంపీడీవోను నిలదీశారు. మరోసారి ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర ఇబ్బందులు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. దీనికి స్పందించిన అధి కారులు ఇకముందు ఇలా జరగకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఎం.నరసింహ మూర్తి,సీనియర్ నాయకులు ఆదిమూర్తి, మండల ప్రధాన కార్యదర్శిలు నాగభూషణ, నరసింహమూర్తి, జిల్లా నాయకులు గోవింద్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు ఆనందప్ప, యువ మోర్చా మండల అధ్యక్షులు రాజు, సత్యసాయి జిల్లా కార్యవర్గ సభ్యుడు సాయికుమార్ గౌడ్, ఈశ్వర్, రమేష్, కీర్తన, బిజెపి నాయకులు యువ మోర్చా నాయకులు ఉన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించండి : సిఐ



**రాప్తాడు మేజర్ న్యూస్ :**వాహన చోదకులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సీఐ శ్రీహర్ష వాహన చోదకులకు సూచించారు . సోమవారం స్థానిక జాతీ య రహదారిపై వాహ నాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు అధిక లోడుతో జాతీయ రహదారిపై ప్రయాణాలు చేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అసాంఘిక కార్యకలాపాలకు వాహనాలు ఉపయోగించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సూచించారు . ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి గమ్యాలకు సురక్షితంగా చేరుకోవాలని సూచించారు అనుమతులు సరిగా లేని వాహనాలకు ఈ సందర్భంగా జరిమానాలు విధించారు .ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులే టార్గెట్‌గా కక్ష సాధింపులు

**- బరితెగిస్తున్న కూటమి ప్రభుత్వం**
**- ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతాం**
**- హీరాపురం ఫయాజ్ బాషా**



తాడిపత్రి, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులే టార్గెట్ చేస్తూ కక్ష సాధింపులకు కూటమి ప్రభుత్వం బరితెగింపుకు పాల్పడుతుందని వైయస్ఆర్సీపీ రాష్ట్ర మైనారిటీ నాయకులు హీరాపురం ఫయాజ్ భాష అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ ముమ్మాటికి రాజకీయ కక్ష సాధింపు అన్నారు. అలాగేపెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు తో లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్ట్‌లకు పాల్పడుతున్నారని అన్నారు. ఆ ప్రక్రియలో అంతులేని దారుణ వేధింపులు ఇంకా కొనసాగితే ఏ మాత్రం సహించబోము అని హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదు అధికారులు శాశ్వతం అని వచ్చేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయం అని దీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం లో నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేదానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. పెద్దిరెడ్డికుటుంబ సభ్యులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని అన్నారు.

## గోవా నూతన గవర్నర్‌ని కలిసిన బిజెపి యువనేత



**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** గోవా గవర్నర్‌గా ఇటీవల నియమితులైన పూసపాటి అశోక్ గజపతిరాజుని ధర్మవరం నియోజకవర్గానికి చెందిన బిజెపి యువనేత పి. రామకృష్ణారెడ్డి విజయనగరంలోని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అశోక్ గజపతిరాజు సేవా మనోభావంతో, రాజవంశీయ ఆధ్యాత్మిక వారసత్వాన్ని కొనసాగిస్తూ అనేక దేవాలయాల అభివృద్ధికి తోడ్పడిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన నాయకులు అని వారు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక వారసత్వం, ప్రజాసేవా దృక్పథం కలిగిన నాయకుడికి గోవా గవర్నర్‌గా అవకాశం రావడం ఎంతో గర్వకారణమని పి.రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

## మినరల్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు

**- కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు విద్యార్థులు**



**ధర్మవరం టౌన్ మేనేజర్ న్యూస్:** మండలంలోని చిగిజర్ల స్కూల్ నందు సాగినీటి సమస్య తలెత్తడంతో పరిటాల శ్రీరామ్ జోక్యం చేసుకొని పరిష్కరించారు. ఈనెల 7వ తేదీన ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ చిగిచెర్ల పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ కు వెళ్లి ఉపాధ్యాయులు అక్కడ చదువుకున్న పిల్లలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత రెండు సంవత్సరముల నుంచి మినరల్ వాటర్ ప్లాంట్ రిపేర్ లో ఉండడంవల్ల పిల్లలకి నీటి సమస్య ఇబ్బందిగా ఉన్నదని శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. పరిటాల శ్రీరామ్ చొరవ తీసుకొని రిపేరు చేయించడంతో తాగునీటి సమస్య పరిష్కారం లభించడంతో అటు ఉపాధ్యాయులు ఇటు విద్యార్థిని విద్యార్థులు పరిటాల శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పార్థారెడ్డి, చెంద్రాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లికి వందనంపై ఆరా తీసిన టీడీపీ నాయకులు..



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం ఎం సి పల్లె పంచాయతీ గరిమేకలపల్లి గ్రామంలోని పాఠశాలను తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం ఎలా ఉన్నదని, మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు పడ్డాయా లేదా నీకు స్కూల్ బ్యాగులు, బుక్కులు ,బెల్టులు అందాయా లేదా అని పిల్లలను ఆరా తీశారు . దానికి విద్యార్థులందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మాజీ సర్పంచ్ బిల్లే ముత్యాలన్న మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బ్యాంక్ ఆదినారాయణ, బి సత్యనారాయణ, డీలర్ ఆదిశేషులు, కె మారుతి ,రాధాకృష్ణ ,కంసాలి నగేష్, గోవిందరెడ్డి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్‌గా బొట్టు శ్రీనివాసులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ గా గోరంట్ల పట్టణానికి చెందిన పెనుకొండ అసెంబ్లీ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులను నియామకం చేసినట్లు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు (జీ ఏం శేఖర్) గోరంట్ల మోహన్ శేఖర్ కి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి, మంత్రి ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ కి జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులకు, పెనుగొండ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## డిపిఓ నాగరాజు నాయుడు పై దురుసు ప్రవర్తన హేయం

**ఆల్ ఇండియా వాల్మీకి గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు పై జేసీ ప్రభాకర్ రెడ్డి దురుసు ప్రవర్తనను ఆల్ ఇండియా వాల్మీకి గెజిటెడ్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తోందని జిల్లా అధ్యక్షులు నరహరి ఓ ప్రకటన విడుదల చేశారు. పరిపాలన పరమైన సమస్యలు ఉంటే అవి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు చేయించుకోవాలి కానీ ఇలా ఉద్యోగిని పరుష పదజాలంతో మాట్లాడి అవమానించడం సబబు కాదన్నారు. కావున జెసి ప్రభాకర్ రెడ్డి తన వ్యాఖ్యాలను వెనక్కి తీసుకోవాలని ఆల్ ఇండియా వాల్మీకి గెజిటెడ్ అధికారుల సంఘం కోరింది.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం



పరిగి మేజర్ న్యూస్: ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు పనిచేస్తూ బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు సుకన్య రాధమ్మ పాండురంగప్ప పద్మ మహేష్ దీపక్ లను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుని జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఎంఈఓ 2 శేషాచలం రిటైర్డ్ ఇందిరమ్మ ఎస్ఎంసి కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు సోమవారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థలదాత హొన్నంపల్లి అంజినప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీ అనివార్యమే అని, ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు అనేది సర్వసాధారణమని వారు ఎక్కడ పని చేసిన వారి సేవలు, జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయని, మరింత మంది విద్యార్థులకు సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి సూర్యనారాయణ జగన్ జై చంద్ర రెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ మూన్ విద్యార్థుల ప్రతిభ



కదిరి, మేజర్ న్యూస్ :ఈ నెల 20న కడప మునిసిపల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సౌత్ ఇండియా ఇన్వి టేషనల్ కరాటే ఛాంపి యన్షిప్‌లో బ్లూ మూన్ స్కూల్స్, కాలేజీలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ చాటారు. కటా, కుమితే విభా గాల్లో పోటీపడిన విద్యార్థులు పలు మెడల్స్‌ను సాధించి పాఠశాల గౌరవాన్ని పెంచారు.డిగ్రీ విద్యార్థిని ఎం. నికిత బాయి కుమితే విభాగంలో మొదటి స్థానం, కటా విభాగంలో రెండవ స్థానం, ప్రమేష్ రాయల్ కటా విభాగంలో మొదటి స్థానం విష్ణు, పావని కటా విభాగంలో మొదటి స్థానం,విష్ణు కుమితే విభాగంలో రెండవ స్థానం, మనోహర్, ధ్రువి కటా విభాగంలో రెండవ స్థానం,వెన్నెల కటా విభాగంలో మూడవ స్థానం నిలిచారు. ఈ విజ యాలు విద్యార్థుల నిబద్ధత, కోచ్‌ల మార్గదర్శనం బ్లూ మూన్ సంస్థల ప్రోత్సా హానికి స్పష్టమైన నిదర్శనంగా ఉంది. విద్యార్థులను చైర్మన్ మంచి శివశంకర్ అభినందించారు . ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి , మాధవ రెడ్డి, పీ.ఈ.టీ రామాంజుల రెడ్డి , విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## టీబీ జబ్బుపై అవగాహన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల పరిధి లోని మంగళమడక సచి వాలయం గరుగు తాండ గ్రామంలో సోమవారం టీబీ జబ్బు పట్ల అవగా హన కల్పించారు. టీబి సూపర్వైజర్ శ్రీనివా సులు మాట్లా డుతూ టీబి వ్యాప్తి, లక్షణాలు గురించి తెలియజేస్తూ 2 వారాల పాటు దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, కళ్లె రక్తం పడటం, ఛాతీ నొప్పి, శ్వాస ఆడకపోవడం, బరువు తగ్గడం,ఆకలి లేకపోవడం,అలసట,మెడలో వాపు, ఇతర అదనపు ఊపిరితి త్తుల సంకేతాలు లక్షణాలు (కీళ్ల నొప్పి, వాపు శోషరస కణుపులు, వెన్ను నొప్పి, తలనొప్పి గందరగోళం మొద లగు లక్షణాలు ఉన్నవాళ్లు కచ్చితంగా గల్ల పరీక్ష చేయించు కుని, వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు మందులు వాడితే జబ్బు నయమైతాదని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆరోగ్య కార్యకర్త నాగవేణి, ఎం ఎల్ హెచ్ పి విజయ్ కుమారి, ఆశా నారాయణమ్మ, పాల్గొన్నారు.

## ఉద్యోగులను పరుషంగా మాట్లాడడం మంచిది కాదు..



పుట్టపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా పంచాయతీరాజ్ అధికారిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పరుషంగా మాట్లాడ డం మంచిది కాదని శ్రీ సత్యసాయి జిల్లా డిప్యూటీ ఎంపీడీవోల సంఘం పేర్కొన్నది. రెండు రోజుల క్రితం అనం తపురం జిల్లా పంచాయతీ అధికారిపై జేసీ ప్రభాకర్ రెడ్డి పరుషంగా మాట్లాడారని, అధికారుల పట్ల ప్రజా ప్రతినిధి వ్యవహరించిన తీరు సక్రమంగా లేదని పేర్కొంటూ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్ల చేపట్టాలన్నారు. ఎంపీడీవో నవీన్ తో పాటు డిప్యూటీ ఎంపీడీవో అశోక్ రెడ్డి తదితరులు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

## హోం మంత్రిని కలిసిన జనసైనికులు



మడకశిర మేజర్ న్యూస్: రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ను సోమ వారం నియోజకవర్గ చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షుడు, జనసైనికులు వెంకటేష్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మహిళ మంత్రులకు జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, నాయకులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు..

### - పురం అభివృద్ధికి ఎమ్మెల్యే బాలయ్య పెద్దపీట
### - అవినీతి అక్రమాలు ఎంపీ మిథున్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య
### - వైసిపి నాయకులు విమర్శలపై టిడిపి నాయకుల మండిపాటు



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఆర్ జె హెచ్ ఫంక్షన్ హాల్ నందు సోమ వారం మండల తెలుగుదేశం నాయ కులు విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సమా వేశంలో భాగంగా హిందూపురం నియోజకవర్గం లో శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నిరంతరం అడుగ డుగునా అభివృద్ధి బాటలో ప్రతి అడుగు ప్రజల వైపు వేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ ప్రాంతంగా హిందూపు రాన్ని అభివృద్ధి చేస్తున్న తెలుగుదేశం పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ మండిపడ్డారు. ఆది వారం వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమా వేశంలో అ పార్టీ నాయకులు తెలుగు దేశం పార్టీ నాయకుల పై చేసిన విమర్శలకు సోమవారం మండల కన్వీనర్ అభిలాష్ సమావేశం ఏర్పాటు చేశారు. కన్వీనర్ తో పాటు మాజీ ఎంపీపీ ఆనంద్ సర్పంచ్ సిద్ధార్థ, వీర శేఖర్, రామాంజనమ్మ, మారుతి ప్రసాద్, సిరివరం కిష్టప్ప, సూర్య ప్రకాష్, శ్రీరాములు మాట్లా డుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో ప్రతి వ్యవస్థను నాశనం చేయడమే కాకుండా కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారు అన్నారు. ప్రతి చోట దౌర్జన్యాలు హత్యలు ఆక్రమణలు చేసిన ఘనత వైసీపీకి దక్కుతుందన్నారు. హిందూపురం వైసిపి ఇంచార్జ్ దీపికమ్మ వాస్తవాలు తెలుసు కొని మాట్లాడాల న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రావణ కష్టంతో ఐదు సంవ త్సరాలు ప్రజలు తల్లడిల్లార న్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాది లోనే 4వేల వృద్ధాప్య పెన్షన్, చదువుకునే విద్యార్థికి ఎంతమంది ఉన్నా రూ.13 వేలు అందించమన్నారు. ఆగస్టు నెలలో మహి ళలకు ఉచిత బస్సులు కల్పిస్తామని తెలిపారు. హిందూపురంతో పాటు లేపాక్షి మం డలం భవిష్యత్తులో పారిశ్రామికవాడగా అభివృద్ధి చేయడమే కాకుండా విద్యావంతు లకు ఉద్యోగాలు పరోక్షంగా ఉపాధి కల్పించడం కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ తన సొంత నిధులతో కూడా విద్య ఆరోగ్యం పట్ల ఎంతో ఖర్చు చేసి ఎప్పటిక ప్పుడు బాసటగా నిలవడమే కాకుండా నియోజకవర్గం నలు గురు సహాయకులు పెట్టి సేవలందించడం జరుగుతుందన్నారు. మద్యం కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వంలో కోట్లాది రూపాయల కొల్లగొట్టారని ఆయన అక్రమాలు అవినీతి దౌర్జన్యాలు చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యని ఆయన జీవితమంతా దోపిడీ సంపాదనకే సరిపో యిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా భాజపా నూతన కమిటీ నియామకం : జిల్లా అధ్యక్షులు



పుట్టపర్తి ప్రతినిధి.మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ప్రకటించారు. పార్టీలో వివిధ వర్గాల వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని పార్టీలో బాగా పనిచేస్తున్న వారికి జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని ప్రాంతాల వారికి ప్రాధాన్యత కల్పించారు.

**బీజేపీ నూతన కార్యవర్గ వివరాలు**

బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా జ్యోతి ప్రసాద్,( పుట్టపర్తి ) జిల్లా ప్రధాన కార్యదర్శులుగా తలమర్ల హరికృష్ణ గౌడ్, (పుట్టపర్తి )అమర దేవేంద్ర (హిందూపురం) సాకే ఓబులేసు ంధర్మవరం) జిల్లా ఉపాధ్యక్షులుగా కే రామ్మోహన్ (కదిరి ) గిరిజమ్మ (కదిరి) షేక్ ముంతాజామ్మ, (పెనుకొండ) తిరుమలేష్ (హిందూపురం) పురుషోత్తం (మడకశిర) జింకా రామాంజనేయులు (ధర్మవరం) కార్యదర్శులుగా డోల రాజారెడ్డి, (ధర్మవరం ) హను మంత్ రెడ్డి, ( పుట్టపర్తి )రమ్య, (పెను కొండ) కుసుమ జయరాం, (పుట్టపర్తి ) టి.ఆనంద్ ( కదిరి ) వేణుగోపాల్ (పెనుకొండ )జిల్లా కోశాధికారిగా ముత్యాల సురేంద్రబాబు (పుట్టపర్తి )జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ గా భాస్కర్ (పుట్టపర్తి) జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా అశోక్ కుమార్ (హిందూ పురం )కో కన్వీనర్ గా శ్రీనివాసులు (పెనుకొండ )నియమించారు. జిల్లాలో బిజెపి పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పిలుపునిచ్చారు. ఎన్నికైన వారికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## అత్యాచారాలకు పాల్పడుతున్న నేరస్తులను కఠినంగా శిక్షించాలి

### - సత్యసాయి జిల్లా ఎస్పీకు వినతి పత్రం అందజేత

మడకశిర మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళితలపై దాడులు అదేవిధంగా దళిత మహిళ విద్యార్థిలపై జరుగుతున్నటువంటి అత్యాచారాలు అరికట్టి అత్యాచారం పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి ఆ బాధిత కుటుంబాలకి భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రత్న కు సోమవారం వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసిం హమూర్తి వినతి పత్రం ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర హోంమినిస్టర్ వంగలపూడి అనిత మడకశిర పర్యటనలో భాగంగా వచ్చిన ఆమెకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళితులపై దాడులు, మహిళా విద్యార్థి నులపై జరుగుతున్న అత్యాచారాలను పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని వైయస్సార్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి పేర్కొన్నారు.



## జిల్లా నూతన కమిటీ సభ్యులుగా లక్ష్మీనారాయణ ఎంపిక



చిలమత్తూరు, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా నూతన కమిటీ లక్ష్మీ నారా యణప్ప కార్యవర్గ సభ్యుని గా జిల్లా అధ్యక్షులు శేఖర్ స్వామి నియమిస్తూ ఆదేశా లు జారీ చేశారు. ఈ మేరకు హిందూపురం తాలూకా ఇంచార్జ్ ఆదర్శ్ ఆధ్వర్యంలో చిలమత్తూరు మండలం దేమకెతేపల్లి గ్రామనికి చెందిన సూరన్న గారి లక్ష్మీనారాయణప్ప ను జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండల స్థాయి నుండి జిల్లా స్థాయి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీని తమ వంతుగా కృషిచేసి పార్టీని బలోపేతం చేస్తానని తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీపీ స్కూల్ లో సోమవారం నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో రామా నాయక్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తుడు జగన్మోహన్ రెడ్డి

## - జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి శూన్యం - ఆధారాలతో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్
## - మీడియా సమావేశంలో వైసిపి నేతలపై హోంమంత్రి ఘాటు వ్యాఖ్యలు

**మడకశిర,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం 100% పూర్తి అయినా సందర్భంగా.. మడకశిర విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితకు మడకశిర నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టి మంగళ వాయిద్యాలతో మహిళలు మండల హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం హోం మంత్రి అనిత మడకశిర పట్టణంలోని తెదేపా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అక్కడికి విచ్చేసిన తెదేపా నాయకులు కార్యకర్తలు ప్రజలతో పలు విషయాల గురించి చర్చించడం జరిగినది అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వైసిపి అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పై ధ్వజమెత్తిన హోం మంత్రి. రాజకీయ ముసుగు ధరించిన పెద్ద నేరస్థుడు జగన్ అని హోమ్ మంత్రి విమర్శించారు. 2019 ఎన్నికలలో ఒకసారి అవకాశం ఇవ్వండి అని అధికారం చేపట్టిన ఐదేళ్ల కాలంలో పలు వ్యవస్థలను నిర్వీర్యం చేసి తన అసమర్థత పాలనలో రాష్ట్రం అభివృద్ధి




కుంటిపడిందని 20 ఏళ్లు వెనక్కి వెనక్కి నెత్తిన ఘనత జగన్ కి దక్కుతుందన్నారు. తదనంతరం మడకశిర పట్టణ పరిధిలో గల చీపులేటి గ్రామం ఉన్నటువంటి ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ను పర్యటించి అక్కడ విధులు నిర్వహిస్తున్న కార్మికులతో గార్మెంట్లో తయారీ విధానాన్ని మరియు ఇతర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మడకశిర పట్టణంలోని వాల్మీకి అంబేద్కర్ నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి పట్టణంలోని అన్నా క్యాంటీన్ ను సందర్శించి అన్నా క్యాంటీన్ నందు అందిస్తున్న భోజనాలను పరిశీలించి భోజనాలు చేస్తున్న వారిని స్వయంగా సుచి రుచి శుభ్రత క్యాంటీన్ నిర్వహిస్తున్న నిర్వాహకుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వగృహానికి హాజరై తాంబూలం స్వీకరించి. గుడిబండ మండల కేంద్రంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి బహిరంగ ర్యాలీని నిర్వహించి అనంతరం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుంది. తదానంతరం మడకశిరకు విచ్చేసి పూలే సర్కిల్ నందు నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి తో పాటు బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, నియోజకవర్గ మండల కన్వీనర్లు, కూటమి నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, తెదేపా ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు


### కూటమి ప్రభుత్వంలో

# దళితులు, గిరిజనులకు రక్షణ కరువు

- వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప
- సామూహిక లైంగిక దాడికి గురైన బాలికకు న్యాయం చేయాలి
- బిడ్డకు జన్మనిచ్చిన బాలికను పరామర్శించేందుకు అనుమతివ్వరా?
- హత్యకు గురైన గిరిజన విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలి
- దళితులకు అన్యాయం జరిగినా పట్టించుకోని ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బండారు శ్రావణి
- ఎస్ఎల్ ఈరలక్కప్పను అడ్డుకున్న పోలీసులు



**అమరాపురం మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప అన్నారు. సత్య సాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని ఏడుగుర్రాలపల్లిలో సామూహిక లైంగిక దాడికి గురైన దళిత బాలికను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రామగిరి మండలంలోని ఏడుగుర్రాలపల్లిలో సామూహిక లైంగిక దాడికి గురైన దళిత బాలిక మూడు రోజుల క్రితం అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అధికార యంత్రాంగం గోప్యంగా ఉంచగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో మడకశిర పర్యటనకు వస్తున్న హోం మంత్రి అనితకి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న తరుణంలో కదిరే పల్లి క్రాస్ దగ్గర అడ్డుకున్న పోలీసులు. రాష్ట్రానికి హోంమంత్రిగా ఉన్న అనిత దళితురాలై ఉన్నా తమ వర్గానికి న్యాయం జరగడం లేదని అన్నారు. ఇటీవల మహిళా కమిషన్ చైర్పర్సన్ జిల్లాకు వచ్చి వెళ్లినా దళిత బాలికకు న్యాయం జరగలే దన్నారు. ఇప్పుడు ఆ బాలిక మగబిడ్డకు జన్మనిచ్చిం దని పేర్కొన్నారు. తల్లీబిడ్డ సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలన్నారు. బాధిత బాలికకు న్యాయం చెయ్యాలని వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తుంటే తమను అడ్డుకోవడం దారుణ మన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? ఆట విక రాజ్యంలో ఉన్నామా? అంటూ ధ్వజమె త్తారు. అలాగే అనంతపురంలో ఇంటర్ చదువుతున్న గిరిజన విద్యార్థిని తన్మయిని హత్య చేసినా ఆ కుటుంబాన్ని ఆదుకున్న దాఖలా లేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఎంఎస్ రాజు, బండారు శ్రావణి ఎమ్మెల్యేలు గా గెలిచినా దళితుల సంక్షేమం గురించి ఆలోచించడం లేద న్నారు. దళిత సంఘాల ద్వారా రాజకీయంగా ఎదిగిన ఎంఎస్ రాజు అదే దళితులకు అన్యా యం జరిగుతుంటే నోరుమెదపట్లేదని మండిపడ్డారు. ఏడుగుర్రాలపల్లిలో దారుణ ఘటన జరిగితే బాధిత బాలికను పరామర్శించే ఓపిక హోం మంత్రి అనితకి లేదా? అని ప్రశ్నించారు. బాధితుల తరఫున పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి..

### జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్...



**పుట్టపర్తి ప్రతినిధి: మేజర్ న్యూస్:** సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను, అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ,రామ సుబ్బయ్య, ఆర్డీవో సువర్ణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ ప్రజలు గుమికూడే ప్రాంతాల్లో ప్రజలకు అవసరమయ్యే తాగునీరు, మరుగు దొడ్లు తదితర సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి-101, పెనుకొండ-70, ధర్మవరం-54 కదిరి-35 వినతులు మొత్తం 260 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అర్జీదారులు, పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం..

### - మన్నీల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామంలో సోమవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా గ్రామంలో రూ. 20లక్షల ఎన్ఆర్ఈజీఎస్, మండల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తల్లికి వందనం, గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు వంటి పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు.



తమకు పథకాలన్నీ అందుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. గత ఐదేళ్లకి ఇప్పటికీ తేడా గమనించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. కేవలం అభివృద్ధి, సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా పరిశ్రమలు తీసుకూరావాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# 31న సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- సిపిఐ నాయకులు వేమయ్య యాదవ్, జింక చలపతి**
**- సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శిగా ముసుగు మధు రెండవసారి ఏకగ్రీవంగా ఎంపిక**
**- పలువురు అభినందనలు**

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ఈనెల 31 నుంచి రెండు రోజులపాటు జరిగే సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ చేతివృత్తుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి పిలుపునిచ్చారు. ధర్మవరం నియోజకవర్గ 2వ మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సత్యసాయి సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ , చేనేత చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో 2వ సారి ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శిగా ముసుగు మధును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు నూతన కార్యదర్శిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుల్లాయప్ప, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి



రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి రమణ, శ్రీనివాసులు, బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడగ వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి చెన్నంపల్లి శ్రీనివాసులు, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సకల రాజ, ముదిగుబ్బ మండల కార్యదర్శి శ్రీనివాసులు, తాడిమర్రి మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, రామకృష్ణ, దాసు, సన్న పెద్దన్న, దళిత హక్కు పోరాట సమితి రామకృష్ణ, మహిళా సమైక్య లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ,రమీజా, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి జిల్లా కార్యదర్శిగా డోలా రాజారెడ్డి

**- బిజెపి అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తా!!**
**- అనతి కాలంలోనే నా సేవలను గుర్తించడం ఆనందంగా ఉంది**



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:**శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శిగా డోలా రాజారెడ్డి ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా డోలా రాజారెడ్డి మాట్లాడుతూ.... అనతి కాలంలోనే నా సేవలను బిజెపి పార్టీ గుర్తించి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందని వారు తెలిపారు. జిల్లాలో బిజెపి పార్టీ అభివృద్ధికి తాను అనునిత్యం కృషి చేస్తానని తెలిపారు. నాయకులకు, కార్యకర్తలకు నిత్యం అండదండలుగా ఉంటూ, వారి కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి చేదోడు వాదోడుగా ఉంటానని తెలిపారు. జిల్లా కార్యదర్శి పదవిని అప్పగించిన జిల్లా అధ్యక్షులు శేఖర్కు మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులకు బిజెపి సీనియర్ నాయకులకు, శ్రీ సత్య సాయి జిల్లాలో భారతీయ జనతా పార్టీ సీనియర్ జూనియర్ నాయకులకు పేరుపేరునా వారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నియామకం

**- మంత్రి కార్యాలయంలో ఘన సన్మానం**





శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ సత్యసాయి జిల్లా నూతన జిల్లా కమిటీని పార్టీ జిల్లా అధ్యక్షులు జి.యం. శేఖర్ సోమవారం అధికా రికంగా ప్రకటించారు. ధర్మవరం పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు సాకే ఓబులేసు సత్యసాయి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని పురస్కరించుకొని ధర్మవరం లోని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయంలో సాకే ఓబులేసు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ సాకే ఓబులేసు విద్యార్థి పరిషత్ నుంచే రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, పార్టీలో అనేక కీలక పదవులు నిర్వర్తిస్తూ నిరంతరంగా పార్టీ అభివృద్ధికి శ్రమిస్తున్నారు. తమ ఎంపికకు కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్, మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ కి, జిల్లా అధ్యక్షులు జి.యం.శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ నాగభూషణ ఆచారి, గరుగు మల్లికార్జున, మహేష్, మల్లికార్జున, కొండమీదరాయుడు, సాకే రవి కుమార్, పోతుకుంట రాజు, ప్రదీప్, అనిల్, రమేష్, నాగులయ్య మహాలక్ష్మి, రాధమ్మ, శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి

**ఏఐఎస్ఎఫ్ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బైకు జాతను జయప్రదం చేయండి**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ మహానంది హాస్టల్ దగ్గర ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రికల సమావేశంలో శ్రీకృష్ణదేవరాల యూనివర్సిటీ కార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ.. ఈనెల 30, 31 ఆగస్టు 1, 2 తేదీలను అనంతపురం జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ గురుకుల పాఠశాల కేజీబీవీ పాఠశాల హాస్టల్లో పరిష్కారానికై అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి 6400 కోట్ల రూపాయలను ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్ట్ చేయాలను భర్తీ చేయాలని, ఫీజులు చదువుకోవాలంటే విద్యార్థులకు శాపంగా మారుతున్నటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని, అదేవిధంగా యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం మూడు నెలలు అవుతున్నప్పటికీ డిగ్రీ అడ్మిషన్ ప్రారంభించటకై అనంతపురం జిల్లా వ్యాప్తంగా బైకు జాతాను జయప్రదం చేయాలని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ మహానంది హాస్టల్ దగ్గర నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి మహేష్, శ్రీను నాయక్, రాజు, అంబి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెకు వైకాపా మద్దతు




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులు గత 9 రోజులుగా సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక సమ్మెకు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సోమవారం మద్దతు తెలిపింది. మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప తో కలిసి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం, వారి సమస్యలకు పరిష్కారం చూపకపోగా కంటితుడుపు చర్యగా వేతనాలు పెంచడం శోచనీయమని మున్సిపల్ చేర్ పర్సన్ ఆరోపించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వం 124 జీఓ ప్రకారం ఆయా సెక్షన్ల కు కేవలం రూ.3,500 పెంచి చేతులు దులుపుకుందని విమర్శించారు. దీంతో వాటర్ సెక్షన్, పార్కులు, సెక్యూరిటీ గార్డులు, వెటర్నరీ విభాగాల వారికి అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్య, ఇంజనీరింగ్ కార్మికులు గతంలో ఇచ్చిన హామీలపై దాటవేత ధోరణిని అవలంభించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున 36 జీఓ ప్రకారం వేతనాలు పెంచాలని, గత హామీలపై స్పష్టత ఇవ్వాలని 12వ పీఆర్సీ జీతాలు, కరువు భత్యం, మధ్యంతర భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో నిరవధిక సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు నాగరాజు కూడా పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## దేశంలో మోడీతోనే సుపరిపాలన సాధ్యం



తాడిపత్రి, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే దేశంలో సు పరిపాలన సాధ్యమని బిజెపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం తాడిపత్రి పట్టణ శాఖ ఆధ్వర్యం లో 248 బూత్ లో నరేంద్ర మోడీ సు పరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు.మోడీ ప్రవేశపెట్టిన అటువంటి పథకాలను వివరిస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11ఏళ్లలో భారతదేశ దశ, దిశ వైభవాన్ని విశ్వవేదికపై నిలబెట్టిన ఘనత ప్రధాని మోదీదే అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మీనారాయణ, అదిశేష రెడ్డి, మాజి రూరల్ అధ్యక్షులు రాంబాబు, పట్టణ అధ్యక్షులు కృష్ణ మోహన్ రాజు,రూరల్ అధ్యక్షులు శేషానంద రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబుల్ రెడ్డి, వెంకటరామిరెడ్డి మైనార్టీ రూరల్ అధ్యక్షులు జమాల్ వలి పాల్గొన్నారు..

## ఉద్యోగుల మనోభావాలను కాపాడాలని వినతి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అనంతపురం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి పై దురుసుతనం తో వ్యవహరించి, పరుష పదజాలంతో దూషించి ఉద్యోగుల మనోభావాలను వ్యవహరించారని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని సోమవారం ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం, ఎంపీడీవోల సంఘం, ఉద్యోగులు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో సమర్థ వంతంగా పనిచేయడం జరుగుతుందన్నారు. కానీ జిల్లా అధికారిపై జెసి ప్రభాకర్ రెడ్డి వ్యవహరించిన తీరు ఉద్యోగుల మనస్థాపానికి గురిచేసిందని, ప్రజా ప్రతినిధులతో కలిసి తాము కూడా ప్రజాసేవలో ఉన్నామని, మరోసారి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉద్యోగులకు భద్రత సైతం కల్పించాలని కోరారు.

## రజకుల ఆత్మీయ సమ్మేళనం

తాడిపత్రి, మేజర్ న్యూస్ : యాడికి మండల పరిధిలోని నిట్టూరు గ్రామంలో ఆదివారం రజకుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ సి. సావిత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ రజకుల సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. దీంతో గ్రామంలో ఉన్న రజకులు దోబీ ఘాట్ నిర్మాణం, శుభ్రమైన నీటి వసతి, శౌచాలయాల అవసరం స్పష్టంగా ప్రస్తావించారు. రజక భవనం నిర్మాణానికి ప్రభుత్వం సహాయం కోరారు. సంబంధిత అధికారులను దృష్టికి తీసుకెళ్లి రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారుసమావేశంలో ఈశ్వరయ్య,రవి, రాముడు,సురేష్,నాగేష్ సుబ్బరాయుడు, యల్లప్ప, రామక్రిష్ణ నాగముని, రాజశేఖర్, కృష్ణ పాల్గొన్నారు.





## సీట్ల కేటాయింపుల్లో హవా నడుపుతున్న టీచర్లు

### మోడల్ స్కూల్ సీట్ల భర్తీపై చర్యలు తీసుకోండి.

### ఎంఈఓకు విన్నవించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్లో 6నుండి 9వ తరగతి వరకు ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులకు కేటాయించిన సీట్లలో ఆ పాఠశాల టీచర్లు హవా నడిపారని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆరోపించారు. సీట్ల కేటాయింపులో జరిగిన అవక తవకలపై విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలంటూ వారు సోమవారం ఎంఈఓ నాగమణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ పరీక్షలు నిర్వహించి, ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సీట్లు కేటాయించాల్సిన ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు, రాజకీయ నాయకుల అండదండలతో వారికి నచ్చిన వారికి సీట్లు కేటాయించారని ఆరోపించారు. ఇలా అయితే ప్రతిభకు న్యాయం ఎక్కడ జరుగుతుందని ప్రశ్నించారు. రాయదుర్గం మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు కాకుండా ఇతర నియోజకవర్గాల వారికి సీట్లు ఎలా కేటాయిస్తారన్నారు. మోడల్ స్కూల్ సీట్ల కేటాయింపులో పూర్తిగా అవకతవకలు జరిగాయని, వెంటనే విచారణ చేపట్టి మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే రాయదుర్గం మోడల్ స్కూల్ లో జరిగిన అవకతవకలపై జిల్లా వ్యాప్త ఉద్యమానికి పిలుపు ఇవ్వనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాయదుర్గం నియోజకవర్గ ఉపాధ్యక్షులు తరుణ్, నాయకులు మోహన్, హరి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరిక



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు గాండ్లపెంట మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కటా రుపల్లి పంచాయతీ సాదులవాండ్లపల్లి పంచాయతీ కి చెందిన 10 వైసీపీ కుటుంబాలు వైసీపీని వీడి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. పార్టీలోకి చేరిన వారిలో గోపన్న, నాగరాజు, బి. శంకర్ నాయక్, పి.సూర్య నారాయణ, బి. చలపతి నాయుడు, శ్రీరాములు, ఎం.బయప్ప, శైలజ కుమారి, కె. చలపతిలు ఉన్నారు. వారందరికీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ టీడీపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సి. కొండయ్య,వెంకట రమణ రెడ్డి, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, కేశవ్ రెడ్డి, దాసి రెడ్డి,గోపాల్ నాయక్, గోపాల్, శీన నాయక్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు హంపాపురం గ్రామంలో ఎమ్మెల్యే సునీత పర్యటన



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే పరిటాల సునీత నేడు హంపాపురం లో పర్యటించి అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. తెదేపా మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రకటనలో తెలుపుతూ హంపాపురం గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో సుపరిపా లన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తెదేపా నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని సూచించారు.

### జనసేన సమన్వయకర్త పత్తి చంద్ర శేఖర్ పై

# అసంతృప్తి వ్యక్తం చేస్తున్న జనసేన నాయకులు

**అమడగూరు, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గంలో జనసేన పార్టీకి డీలర్ ఫీల్డ్ అసిస్టెంట్ యానిమేటర్ వంటి పోస్టులలో కూడా ఇప్పించ లేని పరిస్థితుల్లో పుట్టపర్తి జనసేన పార్టీ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఉన్నారని జనసేన పుట్టపర్తి నియోజకవర్గం 6 మండల కార్యకర్తలు , నాయకులు బహిరం గంగా ఆ పార్టీ నాయకుడు పత్తి చంద్రశేఖర్ పై బహిరంగగా విమ ర్శలు గుప్పిస్తున్నారు.పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడిన నాయకులకు కాదని, గత ఎన్నికల సమయంలో వైసీపీ, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ఆమడగురు మండలంలోని మహమ్మదా బాద్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ నియమించడం పై పార్టీ కోసం కష్టపడిన నియోజకవర్గ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఇదే విషయంపై జనసే న నాయకులు కార్యకర్తలు పత్తి చంద్రశేఖర్ ను అడిగితే అతను నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, జనసేన నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పుట్టపర్తిని యోజకవర్గంలో జనసేన నాయకులు కార్యకర్తలు ఎంత విమర్శలు చేసిన నాకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంచి సంబంధాలు ఉన్నాయని నన్నేమీ చేయలేరన్న ధోరణిలో వ్యవహరిస్తున్నానీ జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర పై అసహనం వ్యక్తం చేశారు. పుట్టపర్తి నియోజవర్గంలో జనసేన నాయకులకు, కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాలను ఎవరితో చెప్పుకోలేకలో లోపల బాధపడు తున్నారు. జనసేన కార్యకర్తలను పట్టించుకోలేనటువంటి వ్యక్తి ఇన్చార్జిగా ఉండడానికి అర్హత లేదని పదవులు జనసేన కార్యకర్తలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. టిడిపిలో ఉన్న కొందరు సైతం పత్తి చంద్రశేఖర్ వ్యవహారంపై విమర్శిస్తున్నారు.

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వద్ద తన సొంత పనులు చేయించుకోవడానికి పార్టీని పార్టీ కార్యకర్తలని తాకట్టు పెట్టారని నియోజ వర్గంలో గుసగుసలు వినపడుతున్నాయి .ఇలాగే కొనసాగితే కష్టపడిన వ్యక్తులకి న్యాయం జరగదని కొంతకాలంగా కొంత మంది జనసేన నాయకులు చర్చించుకొని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం.

## అర్ధరాత్రి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్ర హౌస్ అరెస్ట్





### దళిత బాలికకు న్యాయం కోసం వైసీపీ నేతల డిమాండ్

### ప్రభుత్వ తీరుపై సాకే చంద్రశేఖర్ మండిపాటు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:**

రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో సామూహిక లైంగిక దాడికి గురైన దళిత మైనర్ బాలికకు న్యాయం చేయాలని కోరుతూ హోంమంత్రి అనిత పర్యటనను అడ్డుకుంటామని పిలుపునివ్వడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. అనంతపురం సర్వజనాస్పత్రిలో మూడ్రోజుల క్రితం మగబిడ్డకు దళిత బాలిక జన్మనివ్వడంతో ఆదివారం బాలికను పరామర్శించేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో సోమవారం శ్రీసత్యసాయి జిల్లా మడకశిర పర్యటనకు వస్తున్న హోంమంత్రి అనితను అడ్డుకుంటామని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, ఇతర వైసీపీ నేతలు పిలుపునిచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ఆదివారం అర్ధరాత్రి నాయక్‌నగర్‌లోని సాకే చంద్రశేఖర్ ఇంటికి చేరుకుని హౌస్ అరెస్ట్ చేశారు. సోమవారం ఉదయం నుంచి వైసీపీ నాయకులను ఎక్కడికక్కడ గృహ నిర్బంధాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ యువజన, ఎస్సీ, ఎస్టీ విభాగం నేతలు ఉదయాన్నే సాకే చంద్ర ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న పోలీసులతో మాట్లాడారు. దళిత బాలికకు న్యాయం జరిగేలా చూడడం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా తాము నిరసన తెలియజేయడానికి వెళ్తున్నామని స్పష్టం చేశారు. అయితే పోలీసులు వారిని ముందుకు కదలకుండా చేయడంతో అందరూ అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు. తాము ప్రజాస్వామ్యంలో ఉన్నామో? ఆటవిక రాజ్యంలో ఉన్నామో? అర్థం కావడం లేదని మండిపడ్డారు. "నిన్న (ఆదివారం) దళిత బాలికను పరామర్శించేందుకు వెళ్తే అడ్డుకున్నారు. ఈ రోజు హోంమంత్రిని కలిసి విన్నవిస్తామంటే అడ్డుకుంటున్నారు. కూటమి పాలనలో గృహ నిర్బంధాలు ఉండవని గతంలో మంత్రి నారా లోకేష్ చెప్పారు. మరి ఇప్పుడు మమ్మల్ని ఎందుకు హౌస్ అరెస్ట్ చేస్తున్నారు. మైనర్ బాలికకు మంచి భవిష్యత్ అందించాలని కోరడానికి ప్రయత్నిస్తే అడ్డుకోవడం ఏంటి? పోలీసులు రాజకీయ పార్టీ నేతల ఒత్తిళ్లకు అనుగుణంగా పని చేస్తున్నారు. మానవతా దృక్పథంతో మమ్మల్ని మడకశిరకు వెళ్లేందుకు అనుమతించాలని కోరుతున్నాం. దళిత బాలికపై అఘాయిత్యం జరిగితే నిందితులను అరెస్ట్ చేశామని పోలీసులు అంటున్నారు. అరెస్టులతో సరిపెడితే బాలికకు న్యాయం జరిగినట్టా? బాలిక, ఆమె బిడ్డ భవిష్యత్ ఏంటో చెప్పరా? ఈ ప్రభుత్వం తక్షణం బాలికకు న్యాయం జరిగేలా చూడాలాన్నారు. న్యాయస్థానాల్లో జడ్జిల ముందు పోలీసులు కూడా చేతులు కట్టుకునేలా చేస్తాం. దళిత, గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దళిత బాలికతో పాటు అనంతపురంలో హత్యకు గురైన గిరిజన విద్యార్థిని తన్మయి కుటుంబానికి న్యాయం చేయాలి" అని సాకే చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జల శివయ్య, జిల్లా కార్యదర్శి అంజి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె నగేష్, ఎస్సీ సెల్ శింగనమల అధ్యక్షుడు అంజి, యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస దత్త తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు సిపిఎం నాయకులు విజ్ఞప్తి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని గ్రామానికి విచ్చేసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు సిపిఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి టి రామాంజనేయులు, కమిటీ సభ్యులు ఏం పోతులయ్య ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించాలని, పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ వర్షపు నీరు నిల్వ ఉండడంతో ఆ ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. ప్రస్తుతం గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం ఇరుకుగా ఉండడంతో రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నూతన నూతన భవనాలు నిర్మించాలని కోరారు. గ్రామం లో ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గ్రామంలో కాటేమి గుంటను ఆక్రమణకు గురవకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను వారు కోరారు.

## గుండెపోటుతో వైకాపా నాయకుడు లక్ష్మి నారాయణ మృతి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం నాయన వారి పల్లి గ్రామా నికి చెందిన వైకాపా నాయకుడు గాజుల లక్ష్మీనారాయణ గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న వైకాపా సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి నాయనవారిపల్లి గ్రామానికి వెళ్లి లక్ష్మీనారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్బంగా శ్రీరామిరెడ్డి మాట్లాడుతూ వైకాపా కార్యక్రమాలలో లక్ష్మీనారాయణ ఎంతో ఉత్సాహంగా పాల్గొనే వారని తెలిపారు. అలాంటి నాయకుడు మృతి చెందడం బాధకరమని తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మునెయ్య, నారాయణ స్వామి, దాసరి వెంకటరమణ, శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన హోం మంత్రి

### - శక్తి యాప్‌పై మహిళలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి..

### - హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత.

మడకశిర, మేజర్ న్యూస్ :శక్తి యాప్ పై మహిళలు, బాలికలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పోలీస్ అధికారులకు సూచించారు. స్థానిక పట్టణంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను వారు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తో కలిసి వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులకు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్లో ఏర్పాటుచేసిన మహిళ హెల్ప్ డెస్క్, కమాండ్ కంట్రోల్ ను వారు సందర్శించారు. మహిళా హెల్ప్ డెస్క్ కు ఎటువంటి కేసులు వస్తున్నాయి, వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారని ఆరా తీశారు. ఇప్పటివరకు శక్తి యాప్ అవగాహన కార్యక్రమాల ద్వారా ఎన్ని డౌన్లోడ్ చేయించారని ,, వాటి సంఖ్యను మరింత పెంచే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా ఎస్పీ రత్న హోంమంత్రి అనితకు వివరించారు. నేరాలు నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, పాత కేసుల చేదింపులలో శ్రీ సత్య సాయి జిల్లాకు అవార్డు రావడం పై పోలీసులను హోం మంత్రి అభినందించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ, నేరాల కట్టడికి తగు చర్యలు తీసుకోవాలని ఆమె పోలీస్ అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ వి.రత్న , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, డి.ఎస్.పి నర్సింగప్ప, సిఐలు , నాగేష్ బాబు ,రాజ్ కుమార్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత ,గిరిజనులపై దాడులను నిరసిస్తూ 30న మహా ధర్నాను జయప్రదం చేయండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో దళిత ,గిరిజనులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, వేధింపులకు నిరసనగా ఈ నెల 30న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా దళిత, గిరిజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో దళిత సంఘాల నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళిత, గిరిజనుల సమస్యలు, ఎస్సీ ఎస్ టీ అట్రాసిటీ కేసులు, అట్రాసిటీ కేసుల్లో ఎస్సీ ఎస్టీల పైన కౌంటర్ కేసులు, దళిత గిరిజనుల పైన దాడులకు నిరసనగా చేపడుతున్న మహా ధర్నాకు దళిత, గిరిజనులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు కుంటిమద్ది ఓబులేసు కేపీ నారాయణస్వామి, నేరమెట్ల ఎల్లన్న, చిన్న కేశవులు ,చిన్న ఆంజనేయులు,బంగి ఓబుళపతి, మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే నగేష్. బండారు చంద్ర, బాసాని శీను,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శివశంకర్, వరప్రసాద్, మందల పకీరప్ప, చెర్ల రామాంజి,బడికి రాజు బండారు, అనిల్ కుమార్, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో సోమవారం మడకశిర పర్యటనకు వచ్చిన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఆడబిడ్డకు న్యాయం చేయమంటే అర్ధరాత్రి హౌస్ అరెస్ట్ చేస్తారా?

### - రాష్ట్రంలో నడుస్తున్నది నారా పాలన కాదు నరకాసురుని పాలన

### - దళితులు అంటే కూటమి నేతలకు ఎందుకు అంత చిన్నచూపు - వైసీపీ నేతల విమర్శలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లా పర్యటనకు విచ్చేసిన హోంమంత్రి అనిత అత్యాచారానికి గురై బిడ్డకు జన్మనిచ్చిన ఆడబిడ్డకు న్యాయం చేయమంటే వైసీపీ నేతలను అర్ధరాత్రి హౌస్ అరెస్ట్ చేస్తారా అని వైసీపీ నేతలు ప్రశ్నించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం వైసీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు లతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు, దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులు నిత్యకృత్యం అయ్యాయని విమర్శించారు.రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైసీపీలో ముఖ్య నేతలను టార్గెట్ చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజాస్వామ్యాన్నీ ఖునీచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని,మైనర్ బాలిక అత్యాచారానికి గురై ప్రసవిస్తే బాలికను పరామర్శించేందుకు వైసీపీ నేతలు వెళ్తే పోలీసుల ద్వారా అడ్డుకోవడం సిగ్గుచేట న్నారు. బాధిత బాలికకు న్యాయం చేయాలని హోంమంత్రి అనితను ప్రశ్నిస్తారన్న భయంతో వైసీపీ ఎస్సి సెల్ నేతలను అర్ధరాత్రి అక్రమంగా గృహ నిర్బంధం చేయడం,అప్రజాస్వామికమన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిలదీసే ప్రయత్నం చేస్తే అక్రమ అరెస్ట్ చేస్తారా అని,ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేసే హక్కు



కూడా రాష్టంలో లేదా అని ఆయన ప్రశ్నించారు.పార్టీ కార్యక్రమం కోసం మడకశిరకు వచ్చిన హోం మంత్రి అనిత మైనర్ దళిత బాలికను పరామర్శించేందుకు అనంతపురం రాలేరా అని ప్రశ్నించారు. అదే విధంగా ఎలాంటి ఆధారాలు లేకున్నా ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడం కూటమి నేతల కక్షసాధింపులో భాగంగానే అని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సన్నిహితంగా ఉన్నవారిని అక్రమంగా అరెస్ట్ చేస్తూ మానసికంగా దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి ఎన్ని కేసులు పెట్టినా వైసీపీ శ్రేణులు భయపడే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు.

వైసీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నడుస్తున్నది నారా పాలన కాదని నరకాసుని పాలన అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల బాగోగులు పట్టించుకోకుండా నిత్యం నిర్బందాలు,అరాచకాలతో కాలం గడుపుతున్నారన్నారు.దళిత మైనర్ బాలికకు న్యాయం చేయమనడం తప్పు అన్నట్లు అర్ధరాత్రి వైసీపీ నేతలను గృహ నిర్బంధం చేయడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసులు ఇండియన్ ఫిడల్ కోడ్ కాపాడాలని సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కాదు విష కూటమి ప్రభుత్వ పాలన నడుస్తోందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న తొలి అడుగు కార్యక్రమం అపార్టీకి చివరి అడుగుగా నిలుస్తోందని హెచ్చరించారు.మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా రెడ్ బుక్కులో పేజీలు మీ పెన్నులు ఇంకు అయిపోవాల్సిందే మేము ఎప్పుడూ ప్రజల పక్షమే అని ఆయన స్పష్టం చేశారు. ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులుల మాట్లాడుతూ దళితులు అంటే కూటమి నేతలకు ఎందుకు అంత చిన్నచూపు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువైందని, ప్రశ్నిస్తున్న ఎస్సి సెల్ నేతలపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా గృహ నిర్బంధం చేస్తున్నారని విమర్శించారు.నగరంలో 36 మద్యం షాప్ లు కలిగిన ఎమ్మెల్యే కూడా అక్రమ మద్యం,నకిలీ మద్యం అని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. సమావేశంలో బూత్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షులు ఎద్దుల ఆమర్నాథ్ రెడ్డి,ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎగ్గుల శ్రీనివాసులు, కార్పొరేటర్లు శ్రీనివాసులు, ఇషాక్, కమల్ భూషణ్, రహంతుల్లా, వైసీపీ నాయకులు కాకర్ల శీనా, అసిఫ్ పాల్గొన్నారు.

# న్యాయం చేయమని అడిగితే.. హౌస్ అరెస్టులా?

### - వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, టాస్క్‌ఫోర్స్ సభ్యులు రమేష్ గౌడ్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాప్తాడు నియోజకవర్గంలోని ఏడుగుర్రాలపల్లిలో సామూహిక అత్యాచార ఘటనపై హోం మంత్రి జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా.. వైసీపీ నాయకులు, యువజన, విద్యార్థి నాయకులను ఆదివారం రాత్రే ముందస్తుగా హౌస్ అరెస్టు చేయడం సరైంది కాదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్‌ఫోర్స్ మెంబర్ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సామూహిక లైంగిక దాడికి గురైన బాలిక అనంతపురం సర్వజన ఆసుపత్రిలో మూడు రోజుల క్రితం మగబిడ్డకు జన్మినిచ్చిందని, దళిత బాలికకు, బిడ్డకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ.. హోం మంత్రి పర్యటనను అడ్డుకుంటామన్నందుకు వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు



రాజగోపాల్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్నోబులేసు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎగ్గుల శ్రీనివాసులు తదితరులు హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ప్రజల పక్షాన నిలబడుతున్న వైసీపీ నాయకులను, కార్యకర్తలను అక్రమ అరెస్టులతో అణచివేయాలని ఈ ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా.. అక్రమ అరెస్టులు చేసినా.. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ.. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. రాష్ట్రంలో ముఖ్య నేతల అందరిని అక్రమ అరెస్టులతో అణచివేయాలని చూస్తున్నారని, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే తిరుగుబాటు చేసి ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

# డీపీఓ నాగరాజుకు న్యాయం చేయాలి..

### - జిల్లా అధికారిపై దుర్భాషలాడిన జేసీపీఆర్.. తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

### - బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు ను ఈనెల 17వ తేదీన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యక్తిగత దూషణలు చేయడం హేయమైన చర్య అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అధికారులకు భాస్కర్‌బాబుతోపాటు బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు లాయర్ హరి తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారికి సంబంధించిన విధులను ఆటంకపరుస్తూ భౌతిక దాడులు కూడా సిద్ధపడటాన్ని తీవ్రంగా



ఖండిస్తున్నామన్నారు. జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడుకు తగు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తరపున కోరుతున్నామన్నారు. జిల్లా అధికారుల ఆత్మస్థైర్యం దెబ్బతీస్తూ మానసికంగా వేదనకు గురి చేస్తున్న ఇలాంటి సంఘటనలపై తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు, ఉద్యోగులు స్వేచ్ఛగా విధులను నిర్వర్తించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి విద్యార్థి విభాగం అధ్యక్షుడు కేశవ్ కుమార్, నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, వాల్మీకి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, బీసీ సంఘం నాయకులు రమణ, లక్ష్మి నారాయణ, సాకే హరి, డీకే రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల వసతి గృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం - ఏడి జి.అర్చన

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లాలో చదువుతున్న శారీరక వికలాంగత్వం, అంధులు, బధిరుల బాల,బాలికలకు జిల్లా కేంద్రంలోని విభిన్న ప్రతిభావంతుల వసతి గృహాల్లో 2025-25 విద్యా సంవత్సరానికి 3వ తరగతి నుండి డిగ్రీ వరకు ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి జి.అర్చన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని హెచ్ఎల్సీ సమీపంలోని బాలుర వసతి గృహంలో 100 మంది విద్యార్థులు,అరవింద్ నగర్‌లోని బాలికల వసతి గృహంలో 50 మందికి వసతి సామర్థ్యం ఉందని తెలిపారు. ఈ వసతి గృహాల్లో ప్రవేశం పొందిన బాల,బాలికలకు విడివిడిగా వసతి, భోజనంతో పాటు ఉచితంగా దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంకు పెట్టెలు, గ్లాసులు, కాస్మొటిక్ చార్జీలు అందించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెం. 7893577797లేదా కార్యాలయ పనివేళల్లో 08554-232380కు సంప్రదించాలని ఏడి అర్చన తెలిపారు.

## జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా ఎం.శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా ఎం.శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతగిరి జిల్లా ఏటిడబ్ల్యూవోగా విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీనివాసరావును రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు అనంతపురము డిటిడబ్ల్యూవో (ఎఫ్ఏసీ)గా గత నెలలోనే నియమించగా, బాధ్యతల స్వీకరణలో కాస్త ఆలస్యమైంది. ఎట్టకేలకు సోమవారం ఆయన జిల్లా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టగా కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో గిరిజన సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య,వసతి,మెను అమలుకు పటిష్ట చర్యలు తీసుకుంటానని తెలిపారు. జిల్లాలో గిరిజనులకు కేటాయించిన అటవీభూముల ద్వారా ఆయా వర్గాల రైతులకు అభివృద్ధి, ఆదాయం పెంపుకు కృషి చేస్తానని తెలిపారు. గిరిజన కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అందించే పథకాలను అర్హులందరికి అందేలా చర్యలు తీసుకుంటానని నూతన డిటిడబ్ల్యూవో తెలిపారు.

## తెదేపా కార్యకర్త వరదప్ప మృతి

**- నివాళులర్పించిన శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె**



నల్లమాడ మేజర్ న్యూస్ : మండలం లోని కొండ్ర వారిపల్లికి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వరదప్ప (63 ) మృతి చెందారు. విషయం తెలుసుకొని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గ్రామానికి చేరుకొని, వరదప్ప మృతదేహానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి, దహన సంస్కా ర ఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామంలో ఇటీ వలనే మృతి చెందిన టిడిపి కార్యకర్త వేమయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబాన్ని పరామర్శించి, తెలు గుదేశం పార్టీ మీ కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా సహాయంగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మైలే శంకర, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, నల్లమాడ సర్పంచ్ రమావత్ భారతి చాంప్లా నాయక్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ , నరసింహులు, కోట్ల మంజూ రెడ్డి, ఎం రామచంద్ర, గంగు లప్ప, ఎన్. రంగలు, అరవింద్ బాబు,కే నరసింహులు, ఎన్ గంగులప్ప,పాపారాయుడు, అశోక్ నాయుడు, ఎం నరసింహులు, శ్రీనివాస్ నాయుడు, అభి, డి బాలిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

## డివైడర్ను ఢీకొని వ్యక్తి దుర్మరణం



పరిగి మేజర్ న్యూస్: మండలంలోని ధనాపురం క్రాస్ వద్ద ఆదివారం రాత్రి లేపాక్షి మండలం మడ్డిపల్లి గ్రామానికి చెందిన గంగాధరప్ప (41) డివైడర్ను ఢీకొని అక్కడికక్కడే మరణించారు మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు భార్య సునందమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంగడు యాదవ్ తెలిపారు.

## కేరళ మాజీ సిఎం అచ్యుతానందన్ మృతి బాధకరం

**- శ్రీసత్యసాయి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్**

కదిరి, మేజర్ న్యూస్ : కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతి బాధకరమని శ్రీసత్యసాయి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ తెలిపారు.సోమవారం ఆయన సీపీఐ పార్టీ కార్యాలయంలో మాట్లాడు తూ వామ పక్ష పార్టీల నేతృత్వంలో సుదీర్ఘ కాలం రాజకీయాలు నడిపిన నేత నేడు మన మధ్య లేకపో వడం, ఆయన లేని లోటు తీర్చలేనిదని తెలిపారు. 2006-11వరకు కేరళ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం. అహ ర్నిశల పని చేసారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన కుటుంబానికి శ్రీ సత్యసాయి జిల్లా సీపీఐ తరుపున వారి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుం బానికి ప్రగాఢసానుభూతి తెలిపారు.

# మెదడును కాపాడుకుందాం

**- 22న అంతర్జాతీయ మెదడు దినోత్సవం**

**- డా. సి. అనిల్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ కిమ్స్ సవీర, అనంతపురం**



అనంతపురం, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ న్యూరాలజీ సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జూలై 22న అంతర్జాతీయ మెదడు దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సంవత్సరం అన్ని వయసుల వారికి మెదడు ఆరోగ్యం అనే థీమ్ తో ముందుక వెళ్తున్నారు. ఈ థీమ్ ద్వారా చిన్నారులు నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి మెదడు ఆరోగ్యం ఎంత ముఖ్యమో ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశించబ డింది. మెదడు మానవ శరీరంలో అతి కీలక పాత్ర పోషిస్తుంది. మెదడు అదేశాల మేరకు అవయవాలు పని చేస్తాయి. మెదడు మన శరీరానికి కంట్రోల్ సెంటర్‌లాగా పనిచేస్తుంది. ఆలోచన, జ్ఞాపకం, భావోద్వేగాలు, ఆదేశాలు, హార్మోన్ల ఉత్పత్తి, శరీరచలనం వంటి అన్ని కీలక కార్యకలాపాలను మెదడు నిర్వహిస్తుంది. మెదడు ఆరోగ్యంగా లేకపోతే మానవ జీవన నాణ్యతపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇటీవల కాలంలో ఎక్కువ మందిలో మెదడుకు సంబంధించిన వ్యాధు లను గమనిస్తున్నాం. చిన్న వయసులోనే బ్రెయిన్ కణితలు, స్ట్రోక్స్ రావడం చూస్తున్నాం. వీటన్నింటికీ ప్రధాన కారణం శారీరక శ్రమ లేకపోవడం వలన వారికి స్ట్రోక్స్ వస్తున్నాయి. బీపీ ఎక్కువగా ఉండ డం కూడా మరో ప్రధాన కారణం. కాబట్టి బీపీ ఉన్నవారు క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలి కావాల్సిన జాగ్రత్తలు వహించాలి.

### బ్రెయిన్ స్ట్రోక్ అంటే ఏమిటి?

ఎలాంటి ముందస్తు సూచనలు లేకుండా, మెదడుకు ఆక్సిజన్, పోషకాలను తీసుకెళ్లే రక్తనాళాలకు అవరోధం కలగడం లేదా చిట్లడం వల్ల మెదడులోని కొంత భాగం మరణానికి దారితీసి స్ట్రోక్కు గురవుతారు.

### పక్షవాతానికి కారణాలివే

యువత ఎక్కువగా స్ట్రోకు గురవడానికి ప్రధాన కారణం స్మోకింగ్, ఆల్కహాలు (పొగతాడం, మద్యం సేవించడం). జీవన విధానంలో మార్పులు, రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ ఎక్కువ, ఊబకాయం, గుండె జబ్బులు, ఈస్ట్రోజన్ కలిగి ఉన్న హార్మోన్ థెరపీలు, గర్భనిరోధక మాత్రలు వాడిన మహిళల్లో స్ట్రోక్ వచ్చే అవకాశము ఎక్కువ. కొంత మందిలో పుట్టుకతోనే జన్యుపరమైన లోపాల కారణంగా రక్తం గడ్డకట్టే గుణం ఉండి పక్షవావం రావచ్చు. అన్యూరిజం వంటి రక్తనాళాల గోడలు బలహీనంగా ఉండటం వల్ల పక్షవాతం రావచ్చును.

### మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సూచనలు..

ఆహారం: మెదడుకు ఉపయోగపడే పోషక పదార్థాలతో కూడిన ఆహారం తీసుకోవాలి. ఓమోగా-3 ఫ్యాటీ యాసిడ్స్, పచ్చి కూరగాయలు, పండ్లు, పాల ప్రొటీన్లు అవసరం.

**వ్యాయామం:** నడక, యోగా, మైండ్‌ఫుల్‌నెస్ ఫజిల్స్ మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. రోజుకు కనీసం 7-8 గంటలు నిద్ర అవసరం. నిద్రలో మెదడు డిటాక్స్ అవుతుంది.

**మానసిక ఆరోగ్యం:** ఉల్లాసకరమైన చర్చలు, అభిరుచుల అభివృద్ధి, సంగీతం, చదువు వంటి పనులు మెదడు జాగృతంగా ఉంచుతాయి.

సామాజిక సంబంధాలు: కుటుంబ సభ్యులు, స్నేహితులతో మంచి సంబంధాలు మెదడు మీద సానుకూల ప్రభావం చూపుతాయి.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలపై చర్యలు చేపట్టాలి..



పుట్టపర్తి ప్రతినిధి. మేజర్ న్యూస్: మండల కేంద్రమైన రామగిరి లోని దీక్షిత ప్రైవేటు పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, సదరు పాఠశాల పై చర్యలు చేపట్టాలని దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్పను కలసి వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రమైన రామగిరిలోని దీక్షిత ప్రైవేటు పాఠశాల పెట్రోల్ బంక్ సమీపంలో ఉందని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే పాఠశాలల్లోని పిల్లలు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున, జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. మండలంలోని ప్రైవేట్ విద్యా సంస్థలపై అధికారులు కనీస పరిశీలన కూడా చేపట్టలేదని, నిబంధనలకు విరుద్ధంగా అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు.

## అన్ని దానాలకన్న అన్నదానం మహా గొప్ప కార్యక్రమం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 92వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు. అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు. పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుంది శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఓబులేసు, సుబ్బయ్య, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సింగల్ విండో డైరెక్టర్ సునందమ్మ వర్ధంతి

**- విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ**

నల్లమాడ, మేజర్ న్యూస్ :నల్లమాడ ప్రాథమిక సహకార సంఘం మాజీ సింగల్ విండో డైరెక్టర్ దుద్దుకుంట సునందమ్మ మొదటి వర్ధంతిని పురస్కరిం చుకొని సోమవారం బాసంవారిపల్లి గ్రామంలోని సునం దమ్మ భర్త తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వంద మంది పేదలకు, ప్రాథ మిక పాఠశాల లోనే పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, ఇతర వస్తువులను, అదే విధంగా వంద మంది హిళలకు చీరలు, అన్నదాన కార్యక్ర మాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. తన భార్య మరణించిన ఏడాది అవుతుందని, ఆమె జ్ఞాపకార్థం పదిమందికి సేవ చేయాలన్న సంకల్పముతోనే అల్లుళ్లు, కూతుర్లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఉదయాన్నే సునందమ్మ చిత్రప టానికి పూలమాలలు వేసి వర్ధంతి కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లుళ్ళు గోపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కుమార్తెలు పరమేశ్వరి, రాజేశ్వరి, కుటుంబ సభ్యులు ఉన్నారు.



## హౌసింగ్ లబ్ధిదారులపై ఏ ఈ ఆగ్రహం తగదు : సిపిఐ

అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని 2023- 24 సంవ త్సరంలో నిరుపేదలకు ఇళ్లను మంజూరు చేసిందని, లబ్ధి దారులు మండలం లో అనేకమంది ఇంటి నిర్మాణాలను పూర్తి చేశారు. వాటికి సంబంధించిన బిల్లులను మంజూరు చేయాలని సంబంధిత హౌసింగ్ ఏ.ఈ.శివ కుమార్ వద్దకు వెళ్లి కోరగా అతను లబ్ధిదారులపై ఆగ్రహించి పాపం పోనీలే అనుకుంటే ఆఫీసుల వరకు వస్తారా, ఫస్ట్ బయటకు వెళ్ళండి అంటూ వారిపై ఆగ్రహించి, ఆఫీసుల వరకు వస్తే మీకు మంజూరు చేసిన అరకొర బిల్లులను సైతం కట్టిస్తానని లబ్ధిదారులపై మండి పెడుతున్నాడని లబ్ధిదారులు ఆవేదన చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మీపతి, ఉప కార్యదర్శి పకీరప్ప, ఆంజనేయులు, శివన్నలు మాట్లాడుతూ హౌసింగ్ లబ్ధిదారులపై ఆగ్రహించి, బాధ్యతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏ ఈ పై తగు చర్యలు తీసుకుని అతనిని తక్షణం బదిలీ చేసి హౌసింగ్ లబ్ధిదారులకు న్యాయం చేయాలని గ్రీవెన్స్ డే లో ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.

## మాజీ మంత్రి పల్లెను కలిసిన ప్రెస్‌క్లబ్ కమిటీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని అనంతపురంలోని ఆయన స్వగృహంలో అనంతపురం ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆజాద్, కార్యదర్శి భాస్కర్‌రెడ్డిలు ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సహకరించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీనిచ్చారు. మాజీ మంత్రి పల్లెను కలిసిన వారిలో ప్రెస్‌క్లబ్ సీనియర్ జర్నలిస్టులు జంబుల రమేష్ రెడ్డి. సాక్షి రవి, గోపాల్, కోనంకి రవి, కుంచపు భాస్కర్, హరికృష్ణ, కుళ్లాయప్ప, 6టీవీ రవి తదితరులు ఉన్నారు.

## నూతన విద్యా విధానంపై అవగాహన సదస్సు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఉపాధ్యాయ భవన్లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో రాష్ట్రంలో మారిన పరీక్షా విధానం ప్రశ్నాపత్రం ఎంపిక, నూతన సిలబస్ నూతన విద్యా విధానంపై డిసీ ఈబి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. డి సి ఈ బి కార్యదర్శి గంధమనేని శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, ఉప విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు మల్లారెడ్డి, పరీక్ష విభాగాధిపతి హెచ్ గోవింద నాయక్, ఏడి మునీర్ ఖాన్ హాజరయ్యారు. ప్రస్తుత పరీక్ష విధానంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ఏక రీతి పాఠ్యాంశాలు ఉన్నాయి కనుక, ఏకరీతి ప్రశ్నాపత్రాలు అనుసరించి ప్రైవేట్ పాఠశాలలు కూడా ప్రభుత్వ పురస్కాపత్రాలను ఉపయోగించి తమ పాఠశాలలో పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి ప్రజా సంఘాల నాయకులు వినతి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం లో మౌలిక వసతులు లేకుండా పుట్ట గొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలలను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవాలని సోమవారం తహసిల్దార్ షాబుద్దీన్ కు ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రవేట్ పాఠశాలలో మౌలిక వసతులు లేక పోవడంతో పాటు బడుగు, బలహీన వర్గాల పిల్లలను వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల నిర్వహణపై అనేక మార్లు ఎంఈఓకు విన్నవించిన పట్టించుకోన్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య అధ్యక్షులు ప్రసాద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేసు తదితరులు పాల్గొన్నారు.



# తాడిపత్రి స్వకుల శాలి సమాజం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా కేందోలే శారద



తాడిపత్రి మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా గుత్తి రోడ్డులో ఉన్న శ్రీ అంబా భవాని సమాజంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ స్వకులాసాలి సమాజ కార్యవర్గ సభ్యులు ఆల్ యూనిట్స్ ప్రెసిడెంట్ సెక్రటరీ అందరూ సమావేశంకు హాజరుయ్యారు. 14వ మహా పరిషత్ విధి విధానాల గురించి ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ సమాజంలో ఖాళీ అయిన పోస్ట్ లను భర్తీ చేయడం జరిగింది. ఇందులో స్వకుల సాలి సమాజం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా తాడిపత్రికి స్వకుల సాలి సమాజం ప్రెసిడెంట్ కేందోలే చంద్రశేఖర్ సతీమణి కేందోలే శారదను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ స్వకులాసాలి అధ్యక్షుడు కాంబ్లే నగేష్,సరోదే విఠల్ రావు,ఆల్ ఇండియా ఈసీ నెంబర్ సపరే నాగరాజ్,జూజారే వెంకట,సురేష్ బాబు, సరోదే, రాజేంద్రప్రసాద్,కాంబ్లే గోవిందరావు, గణేష్,వెంకటరమణ,రాచూరి భాను ప్రసాద్ ఆల్ యూనిట్స్ ప్రెసిడెంట్ సెక్రెటరీ పాల్గొన్నారు.

## ఆగస్టు 4, 5న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశం

### జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరణ




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను ఆగస్టు 4, 5వ తేదీల్లో సింగనమల నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ తెలిపారు. సోమవారం స్థానిక గణే నాయక్ భవన్ లో జిల్లా ప్లీనరీ పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న ఈ ప్లీనరీని జయప్రదం చేయాలని పరమేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ రజిత, జిల్లా ఉపాధ్యక్షులు వై టి సి రమేష్, తరిమెల గిరి, జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్, భీమేష్, వెంకటేష్ శివ వంశీ మెడికల్ కళాశాల గర్ల్స్ కన్వీనర్ పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారుడిపై ఆవు బీభత్సం



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని బళ్లారి రోడ్డులో సోమవారం ద్విచక్రవాహ న దారుడిపై ఆవు భీభత్సం సృష్టించింది. ఉదయం 7 గంటల సమయంలో విరుపాక్షరెడ్డి అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వస్తుండగా ఆవు అతనిని పొడిచి. భీభత్సం సృష్టించింది. కిందపడిన ఆయన ప్రాణాపాయం నుండి తృటిలో తప్పించుకున్నారు. గమనించిన స్థానికులు అతనిని ఆసుపత్రికి తరలించారు. అయితే పట్టణంలోని ప్రధాన రహదారులు, వీధుల్లో పశువులు విచ్చలవిడిగా తిరుగుతూ, భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారుల్లో పశవులు,కుక్కలు, పందులు, గాడిదలు స్వైరవిహారం చేస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వాహనదారులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై పశువులు, పందులు, కుక్కలు, గాడిదల, మేకల సంచారాన్ని అరికట్టాలని ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## సంబంధం లేని వారిపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు

### వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి




తాడిపత్రి, మేజర్ న్యూస్ :వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం అక్రమ లిక్కర్ కేసులు పెట్టడాన్ని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని వైయస్సార్ విగ్రహం ఎదుట అక్రమ అరెస్టులను ఖండిస్తూ ప్రభుత్వ వైఖరి నశించాలి అంటూ సోమవారం నిరసన చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. ఎంపీ మిధున్ రెడ్డిని ఉద్దేశపూర్వకంగా లేని లిక్కర్ కేసులు సృష్టించి కేసులో ఇరికించి అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలతో , వైసిపి నాయకుల ను వేధింపులకు గురి చేస్తూ అరెస్టుల కు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండ కడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.